TIMES OF VARTHA (07-02-2025)MAD_times of varha main (13-2).qxd 2/7/2025 6:22 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంఖాల దాసు

తెలంగాణ శుక్రవారం, 07 - ఫిబ్రవరి - 2025 సంపుటి : 16 సంచిక : 181 పేజీలు 08 వెల : 6/-


# బాధ్యత ఎమ్మెల్యేలదే

## అత్యధిక చోట్ల సర్పంచులను ఏకగ్రీవం చేయాలి

- ఎస్సీ వర్గీకరణపై ఉమ్మడి నల్లగొండలో భారీ బహిరంగ సభ
- కులగణనపై ఉత్తర తెలంగాణలో మరో సభ
- బేధాభిప్రాయాలను పక్కనపెడదాం
- కొత్త, పాత నేతలు సమన్వయంతో వ్యవహరించాలి
- సమస్యలుంటే చెప్పండి
- కాంగ్రెస్ శాసనసభా పక్ష సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి దిశా నిర్దేశం



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రతినిధులను ఆదేశించారు. రాష్ట్రంలోని మెజార్టీ పంచాయతీలను ఏకగ్రీవం చేయాలని ఆయన సూచించారు. ఆ బాధ్యతను ఎమ్మెల్యేలే తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రజలకు చేరువ చేయాలని కోరారు. వాటికి పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలన్నారు. సీసీ రోడ్లు, గుళ్లు, ఇతర నిర్మాణ అనుమతులు, నిధుల మంజూరు సంబంధిత విషయాల్లో మంత్రులను సంప్రదించాలని సూచించారు. నియోజక వర్గాల్లో బీసీలకు 42శాతం స్థానిక సంస్థల పదవులు కేటాయించే బాధ్యత ఎమ్మెల్యేలే తీసుకోవాలన్నారు. 90శాతానికి పైగా స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలని నాయకులను కోరారు. విభేదాలను పక్కన పెట్టి లక్ష్య సాధన వైపు సాగాలని సూచించారు. కొత్త, పాత నేతలు సమన్వయంతో ముందుకు పోవాలని సూచించారు. గురువారం హైదరాబాద్ ఎమ్‌సీహెచ్‌ఆర్‌డీలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు, ఎంపీలతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్‌కనుగుణంగా బీసీ కులగణన చేపట్టామనీ, దీనిపై ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని విమర్శించారు. వాటిని తిప్పి కొట్టేందుకు ఉత్తర తెలంగాణలో భారీ బహిరంగ సభకు ప్లాన్ చేద్దామని సూచించారు. బీసీ కుల గణనను శాస్త్రీయంగా చేపట్టామనీ, దీనిపై ప్రతిపక్షాలు లేనిపోని అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నాయనిన్నారు. ప్రతీ ఎమ్మెల్యే నియోజకవర్గాల స్థాయిలోనే కౌంటర్ అటాక్ చేయాలని సూచించారు. ఎస్సీ వర్గకరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందనీ, దాన్ని అమలు చేసి చూపామని అన్నారు.

### బీసీ సంఘాలను బీఆర్ఎస్ తప్పుదోవ పట్టిస్తోంది : మహేష్ కుమార్ గౌడ్

బీసీ జనాభాపై బీఆర్ఎస్ వాస్తవాలు తెలియక తప్పుడు ప్రచారం చేస్తోందని పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ విమర్శించారు. బీసీ సంఘాలను మిగతా 3లో..



# ఢిల్లీ బయలుదేరిన సీఎం రేవంత్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బీసీ కులగణన, ఎస్సీ, వర్గీకరణ తదితరాంశాలపై సీఎల్పీలో చర్చించిన విషయాలను అధిష్టానం దృష్టికి తీసుకెళ్లేందుకు వీలుగా గురువారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, మంత్రులు తదితరులు ఢిల్లీకి బయలుదేరారు. కొంత మంది ఎమ్మెల్యేలు కూడా వారివెంట ఉన్నారు.

### ఆ పది మంది దూరం

సీఎల్పీ సమావేశానికి కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దూరంగా ఉన్నారు. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకటరావు, గూడెం మహిపాల్ రెడ్డి, కాలె యాదయ్య, ప్రకాశ్‌గౌడ్, సంజరుకుమార్, కృష్ణమోహన్‌రెడ్డి, అరికెపూడి గాంధీ, పోచారం శ్రీనివాస్‌రెడ్డి హాజరు కాలేదు. వారికి అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు జారీ చేయడం, కేసు సుప్రీంకోర్టులో ఉండటంతో టెక్నికల్‌గా ఏ సమస్యా రాకుండా, ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా వారు ఈ సమావేశానికి గైర్హాజరైనట్టు తెలిసింది. కాగా 56 మంది ఎమ్మెల్యేలు, తొమ్మిది మంది ఎమ్మెల్సీలు భేటీకి హాజరయ్యారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన ఫైళ్లతో సమావేశానికి హాజరయ్యారు. తనపై వస్తున్న ఆరోపణలకు ఆయన వివరణ ఇచ్చారు.


# అన్ని వర్గాల సంతృప్తే మా లక్ష్యం

- కాంగ్రెస్ హయాంలో అన్నీ బుజ్జగింపు నిర్ణయాలే
- అంబేడ్కర్ అంటే కాంగ్రెసకు గౌరవం లేదు: ప్రధాని మోదీ

న్యూఢిల్లీ : సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ (అందరితో కలిసి.. అందరి అభివృద్ధి కోసం) సిద్ధాంతమే తమ ప్రభుత్వాన్ని నడిపిస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు. పేదలు, మధ్యతరగతి, కొత్తగా మధ్యతరగతిలో చేరుతున్న వారి సంక్షేమం కోసం సర్కారు పని చేస్తోందన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చకు బదులిస్తూ మోదీ గురువారం రాజ్యసభలో ప్రసంగించారు. ఈ సందర్భం గా ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెసపై విమర్శలు కురిపించారు. 'దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఆరు దశాబ్దాలపాటు కాంగ్రెస్ పాలనలో బుజ్జగింపు విధానాలే నడిచాయి. 2014 తర్వాత ఈ పద్ధ తి మారింది. బుజ్జగింపు విధానాల మీద కాకుండా.. అందరి సంతృప్తే లక్ష్యంగా పాలన మొదలైంది. వనరులను సమర్థంగా ఉపయోగించుకోవటం, ఏ ఒక్కరినీ వదిలిపెట్టకుండా



అందరికీ పథకాలను చేరువ చేయటంపైనే దృష్టి పెట్టాం.



# కేంద్రం తీరుపై పార్లమెంట్‌లో ప్రతిపక్షాల ఆందోళన..

- భారతీయుల తరలింపులో అమెరికా చర్యలు అమానవీయం
- చేతులకు బేడీలు వేసుకొని వినూత్న నిరసన
- స్తంభించిన లోక్‌సభ, రాజ్యసభలో ప్రతిపక్షాల వాకౌట్

న్యూఢిల్లీ : భారతీయుల తరలింపులో అమెరికా అమానవీయతపై ప్రధాని మోడీ మౌనమేలనంటూ ప్రతిపక్షాలు ప్రశ్నించాయి. మౌనం వీడి స్పందించాలని, భారతీయుల ఆత్మగౌరవాన్ని కాపాడాలని డిమాండ్ చేశాయి. భారతీయుల తరలింపులో అమెరికా అమానవీయంగా ప్రవర్తించడాన్ని నిరసిస్తూ ఆందోళనకు దిగాయి. గురువారం పార్లమెంట్ సమావేశాల ప్రారంభానికి ముందు మకర ద్వారం ఎదురుగా ఇండియా బ్లాక్ పార్టీల ఎంపీలు చేతులకు బేడీలు వేసుకొని వినూత్న నిరసన తెలిపారు. కాంగ్రెస్, డీఎంకే, ఎస్పీ, ఎన్సీపీ, సీపీఐ(ఎం), సీపీఐ, ఆప్, ఆర్జేడీ, జెఎంఎం, నేషనల్ కాన్ఫరెన్స్, ఆర్ఎస్పీ, ఐయూఎంఎల్, వీసీకే, ఎండీఎంకే తదితర పార్టీల ఎంపీలు ఆందోళన చేపట్టారు. అమెరికా భారతీయులను స్వదేశానికి పంపిన తీరులో కేంద్ర వైఫల్యానికి వ్యతిరేకంగా ప్లకార్డులు చేబూని నినాదాలు హోరెత్తించారు. ఈ ఆందోళనలో కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, సమాజ్‌వాది పార్టీ ఎంపీలు అఖిలేశ్ యాదవ్, ధర్మేంద్ర యాదవ్, సీపీఐ(ఎం) ఎంపీలు జాన్ బ్రిట్టాస్, కె.రాధాకృష్ణన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రియాంక గాంధీ మాట్లాతుడూ విశ్వ గురువుగా చెప్పుకునే ప్రధాని మోడీ ఇప్పుడెందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. 'అమెరికా అధ్యక్షులు ట్రంప్, ప్రధాని మోడీ మంచి స్నేహితులంటారు. మరి ఇలాంటి సందర్భంలో ఎందుకు ట్రంప్‌తో మాట్లాడలేదు. మిగతా 3లో..

# రాష్ట్రాల హక్కులు హరించొద్దు

- కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు కేటీఆర్ విజ్ఞప్తి
- మిడ్ మానేరు మీదుగా రోడ్ కమ్ రైల్ బ్రిడ్జికి సహకరించండి కేంద్రమంత్రి గడ్కరీకి వినతి

న్యూఢిల్లీ : రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని, హక్కులను హరించకుండా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) నూతన నిబంధనలను రూపొందించాలని కేంద్ర ప్రభుత్వానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ పార్టీ నేతలతో కలిసి గురువారం నాడిక్కడ పార్లమెంట్‌లో కేంద్ర మంత్రులు ధర్మేంద్ర ప్రధాన్, నితీన్ గడ్కరీలతో కేటీఆర్ సమావేశం అయ్యారు. తొలుత యూజీసీ నూతన నిబంధనలకు సంబంధించిన అంశంపై ధర్మేంద్ర ప్రధాన్‌తో కేటీఆర్ బృందం భేటీ అయింది. తరువాత నేషనల్ హైవే 365-విస్తరణపై నితీన్ గడ్కరీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. అనంతరం కేటీఆర్ విజరు చౌక్‌లో మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం యూజీసీ నిబంధనలో చేయదలచిన మార్పులపై కేంద్ర ప్రభుత్వానికి బీఆర్ఎస్ తరఫున ఆలోచనలను ఆరు పేజీల లేఖ రూపంలో తెలిపామన్నారు. దేశంలో రాష్ట్రాల హక్కులను హరిస్తూ ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఉందన్నారు. రాష్ట్ర పరిధిలోని వర్సిటీల వైస్ చాన్సలర్స్ నియామకానికి వేసే సెర్చ్ కమిటీలకు బాధ్యతను పూర్తిగా రాష్ట్ర గవర్నర్‌కు అప్పగిస్తూ కేంద్రం తీసుకురానున్న యూజీసీ నిబంధనలు సరికాదన్నారు. ఈ నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వ యూనివర్సిటీలను గవర్నర్ల రూపంలో కేంద్ర



ప్రభుత్వం పూర్తిగా తన ఆధీనంలోకి తీసుకోవడమేనని ఆరోపించారు. ఇది సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. అలాగే నో సూటబుల్ క్యాండిడేట్ ఫౌండ్ అనే ఒక నిబంధనను తీసుకురావడంతో ఎస్సీ, ఎస్టీ, బీసీలు రిజర్వేషన్లను కోల్పోతారని చెప్పారు. అభ్యర్థులు దొరకలేదనే సాకుతో ఆ ఉద్యోగాలు ఇతర కేటగిరీలకు భర్తీ చేసే ప్రమాదముందన్నారు. ఇది భారత రాజ్యాంగం ఆయా సామాజిక వర్గాలకు ఇచ్చిన రాజ్యాంగబద్ధమైన హక్కును హరించడమే అవుతుందని ఫైర్ అయ్యారు. యూనివర్సిటీ ఉద్యోగాల భర్తీలో కేవలం విద్యార్హతలపైన మాత్రమే కాకుండా పరిశోధనలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్ర మంత్రికి సూచించినట్టు చెప్పారు. సిరిసిల్ల వరకు నిర్మాణం అవుతున్న నేషనల్ హైవే-365ని వేములవాడ నుంచి కోరుట్ల వరకు విస్తరించాలని కేంద్ర మంత్రిని గడ్కరీని కోరినట్టు కేటీఆర్ తెలిపారు.

TIMES OF VARTHA (07-02-2025)MAD_times of varha main (13-2).qxd 2/7/2025 6:22 AM Page 2



## నేడే కామారెడ్డి జిల్లా బిజెపి నూతన అధ్యక్షుడు నీలం చిన్న రాజులు ప్రమాణ స్వీకరణ మహోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

కామారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులుగా నియామకమైన నీలం చిన్న రాజులు ప్రమాణ స్వీకరణ మహోత్సవం శుక్రవారం జిల్లా బిజెపి కార్యాలయం ఆవరణలో ఉదయం 10 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం ఒంటిగంటకు భోజనం చేయడంతో ముగుస్తుందని కామారెడ్డి జిల్లా బిజెపి అధికార ప్రతినిధి చందూరి హనుమాన్లు యాదవ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకట రమణారెడ్డి, జుక్కల్ మాజీ ఎమ్మెల్యే కుమారి అరుణాతార, జహీరాబాద్ పార్లమెంట్ మాజీ ఎంపీ బిబి పాటిల్ లు హాజరై మార్గదర్శకం చేయనున్నారని ఆయన పేర్కొన్నారు. కామారెడ్డి జిల్లాలోని బిజెపి నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, అభిమానులు, కుటుంబ సభ్యులందరూ సకాలంలో హాజరై కామారెడ్డి జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో నిర్వహించే నూతన జిల్లా అధ్యక్షుని ప్రమాణ స్వీకరణ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## తెలుగు ఆస్ట్రేలియా అసోసియేషన్ ఆధ్వర్యంలో మాజీ జెడ్పిటిసికి ఘన సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త – సదాశివనగర్

సదాశివనగర్ మండలం భూంపల్లి గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు ఇటీవల ఆస్ట్రేలియాకు వెళ్లి తిరిగి స్వదేశానికి తిరిగి వస్తున్న సందర్భంగా టిఎస్ఏ (తెలుగు ఆస్ట్రేలియా అసోసియేషన్) సంస్థ ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా సన్మానించారు. ఆయన విశిష్ట సేవలకు గుర్తుగా టిఎస్ఏ సంస్థ స్మారక చిహ్నాన్ని పడిగెల రాజేశ్వర్ రావుకు అందజేసారు. రాజకీయ రంగంలో, వార్తా పత్రిక సంస్థలో అందించిన సేవలకుగాను జ్ఞాపికను అందించారు. ఆయన పనితీరుకు, నిబద్ధతకు అతని సహచరులు, అధికారులు అభినందనలు తెలిపారు. 70 రోజుల ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా వారి అనుభవాలను, తెలుగు ఔన్నత్యాన్ని వారికి వివరించారు. ఆస్ట్రేలియాలో తెలుగు భాష మాట్లాడడం చాలా గౌరవంగా భావిస్తున్నామన్నారు. అతని అంకితమైన సేవ మరియు రచనలను జ్ఞాపకార్థం, టిఎస్ఏ సంస్థ వద్ద జరిగిన ఒక కార్యక్రమంలో రావుకు ఒక మెమెంటోను అందజేశారు. టిఎస్ ఎ కుటుంబంలో అంతర్భాగమైన మిస్టర్ రావు, తన సహచరులు మరియు తోటివారి గౌరవం మరియు ప్రశంసలను సంపాదించాడు. అతని అలసిపోని ప్రయత్నాలు మరియు శ్రేష్ఠతకు, నిబద్ధత, విజయానికి కీలకపాత్ర పోషించాయి.మెమెంటో ప్రెజెంటేషన్‌కు ప్రముఖులు హాజరయ్యారు, వారు మిస్టర్ రావు సాధించిన విజయాలను ప్రశంసించారు. మరియు అతని భవిష్యత్ ప్రయత్నాలకు అతనికి అన్ని శుభాకాంక్షలు తెలిపారు.మిస్టర్ రావు భారతదేశానికి తిరిగి వెళ్ళేటప్పుడు, టిఎస్ఎ కుటుంబ సభ్యులు అయిన అధ్యక్షులు విజయ్ కుమార్, అంజి రెడ్డి, వెంకటేశ్వర్లు, రాజగోపాల్, వాసుదేవ రావు, అశోక్ కుమార్, సుబ్రహ్మణ్యం నాయుడు ,బచ్చు రమేష్ అతని సేవ పట్ల హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## బాన్సువాడలో క్లస్టర్ బ్లాక్ స్పోర్ట్స్ మీట్ మహోత్సవం..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:




మేరా యువ భారత్కార్యక్రమంలో భాగంగా నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో క్లస్టర్ ఆఫ్ బ్లాక్ స్పోర్ట్స్మీట్ను బాన్స్వాడ,నసురుల్లాబాద్, బీర్కూర్ మండలాల యువతకు ఎస్. ఆర్. ఎన్ .కె డిగ్రీ కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఈ క్రీడా పోటీల్లో వాలీబాల్ ,కబడ్డీ, బ్యాడ్మింటన్, 200 మీటర్ రన్నింగ్ పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను ప్రశంస పత్రాన్ని జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాలస్వామి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ భూలక్ష్మి, ఎస్ఎస్ఎల్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రశాంత్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం వాలంటీర్ సునీల్ రాథోడ్ మాట్లాడుతూ గ్రామీణ స్థాయి లో ఉన్నటువంటి యువతలో క్రీడా నైపుణ్యతను పెంచాలని ఉద్దేశంతో నెహ్రూ యువ కేంద్రం ఈ క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుంది యువతను ఫిట్ గా తయారు చేసి పిట్ ఇండియా గా తయారు చేయడమే నెహ్రూ యువ కేంద్రం ముఖ్య ఉద్దేశం అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల స్పోర్ట్స్ ఇంచార్జ్ చిరంజీవి ఎన్సిసి ఇంచార్జ్ కృష్ణ విటల్ ప్రొఫెసర్ల బృందం పాల్గొన్నారు .

## ఫిబ్రవరి 8న దుర్గామాత ఫంక్షన్ హాల్ ఆవరణలో ఉచిత వైద్య శిబిరం..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని సంగమేశ్వర్ కాలనీ దుర్గామాత ఫంక్షన్ హాల్ ఆవరణలో ఫిబ్రవరి 8 శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉచిత వైద్య శిబిరాన్ని నిజాంబాద్ లోని మెడికవర్ హాస్పిటల్ వారి సహకారంతో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డాక్టర్ దత్తు రాజు ఇంటర్నల్ మెడిసిన్ కన్సల్టెంట్, జనరల్ ఫిజీషియన్, డాక్టర్ ప్రశాంత్ పలుమాలజీ కన్సల్టెంట్, వారు విచ్చేసి రోగులను పరీక్షిస్తారని తెలిపారు. ఈ సదవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆరవ వార్డు మాజీ కౌన్సిలర్, బాన్సువాడ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, బారాస నియోజకవర్గం నాయకులు, షేక్ జుబేర్ కోరారు.

## 4 నెలల వేతనాలకై ధర్నా



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

తెలంగాణ రాష్ట్ర మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ బాన్సువాడ డివిజన్ కమిటీ తరఫున గురువారం నాడు బాన్స్వాడ ఎం సి హెచ్ హాస్పిటల్ ముందు నాలుగు నెలల వేతనాలు చెల్లించాలని శానిటేషన్ కార్మికులు, పేషెంట్ కార్మికులు, సెక్యూరిటీ కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు దుబాస్ రాములు, సయ్యద్ అమర్ అలీ, రేణుక, సంతోష్ గౌడ్, సురేఖ, సంగీత, కళ్యాణి, గంగారాం, సాయిలు తదితరులు పాల్గొన్నారు

## ఆహార కల్తీ మహమ్మారిపై అంగన్వాడి కేంద్రాల్లో చైతన్య సదస్సు

### తల్లిదండ్రులలో అవగాహన కల్పించిన వినియోదారుల ఆర్మూ డివిజన్ కమిటీ

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ/ఆర్మూర్




నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ డివిజన్ అధ్యక్షుడు పొడపెల్లి అనిల్, జిల్లా ఉపాధ్యక్షుడు రాజుల రామనాథం ల ఆధ్వర్యంలో ఆర్మూర్ అంగన్వాడీ కేంద్రాల్లో ఆహార కల్తీ – అయోడిన్ ఉప్పు లో ప్లాస్టిక్ అంశం పై చైతన్య సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబ రాజు చక్రపాణి మాట్లాడుతూ.., ఆహార కల్తీ మహమ్మారి రోజు రోజుకు విజృంభిస్తున్న క్రమంలో వినియోగదారులుగా అందరూ చైతన్య వంతులు కావాలని అన్నారు. ఉప్పు, పప్పులు, వంటనూనెలు మొదలుకొని వివిధ రకాల అయోడిన్ ఉప్పులు ప్లాస్టిక్ సంచుల్లో అమ్మకం జరుగుతున్నందున మైక్రో ప్లాస్టిక్ కడుపులోకి చేరడం, క్యాన్సర్ బారిన పడుతున్నారని తెలిపారు. ప్లాస్టిక్ ప్యాకింగ్ వలన అయోడిన్ ఉప్పు లక్ష్యం వృధా అయిపోతున్నదని, కాబట్టి అన్ని రకాల ఉప్పు తయారీ దారులు ప్లాస్టిక్ కవర్ లలో ప్యాకింగ్ చేయరాదని తెలిపారు. ఆహార భద్రతా ప్రమాణాల చట్టం 2013 నిబంధనల ప్రకారం ఆహార పదార్థాలను ఒక వేళ ప్యాకింగ్ లో చేస్తే, ఆ ప్లాస్టిక్ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రమాణాలు ప్యాకింగ్ పై ముద్రించాలని తెలిపారు. కాని వివిధ రకాల అయోడిన్ ఉప్పు తయారీ సంస్థలు నాసిరకం ప్లాస్టిక్ కవర్ లలో ఉప్పు ప్యాకింగ్ చేసి, చిన్న పిల్లలతో సహా అందరికీ క్యాన్సర్ రావడానికి కారణం అవుతున్నారని సాంబ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పెందోట అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు రాజుల రామనాథం, వి. యన్. వర్మ, ప్రధాన కార్యదర్శి సందు ప్రవీణ్, ఆర్మూర్ డివిజన్ అధ్యక్షుడు పొడపల్లి అనిల్, రూరల్ ఇంచార్జీ కార్యదర్శులు యాటకర్ల దేవేష్, అంగన్వాడీ సూపర్వైజర్లు నళిని, వెన్నెల వెంకట రమణమ్మ, అంగన్వాడి టీచర్, అంగన్వాడి హెల్పర్స్, విద్యార్థిని విద్యార్థులు బాలింతలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొని వంట నూనెలు, కందిపప్పు, ఫోర్టిఫైడ్ బియ్యం నిల్వ లలో జాగ్రత్తల పై నేడు ఆర్మూర్ లోని అయిదు సెంటర్లు హుస్నాబాద్ గల్లీలో రెండు, జర్నలిస్టు కాలని, మగ్దూమ్ నగర్‌లలో కార్యకర్తలను చైతన్యపరిచారు .

## విద్యార్థుల సృజనాత్మక శక్తి, కళాభిరుచులు అభినందనీయం





సొసైటీ బాధ్యులు లలితాదేవి, తారా చౌదరి, విజయలక్ష్మి

### విజయ్ హై స్కూల్ లో ఘనంగా ఫుడ్ ఫేట్, క్రాఫ్ట్ మేళ

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ విద్యావిభాగం

విద్యార్థులను చదువుతోపాటు వారిలో ఉన్న సృజనాత్మక శక్తిని, కళాభిరుచులను ప్రోత్సహించడం అభినందనీయమని ఐడియల్ ఎడ్యుకేషన్ సొసైటీ సభ్యులు అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ముబారక్ నగర్ లో గల విజయ్ హై స్కూల్ లో ఫుడ్ ఫేట్, క్రాఫ్ట్ మేళాను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐడియల్ ఎడ్యుకేషన్ సొసైటీ ట్రెజరర్ సి. హెచ్. లలితాదేవి, సభ్యులు ఏ. తారా చౌదరి, విజయలక్ష్మి హాజరై జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా ఆరవ తరగతి విద్యార్థులు వారి పాఠ్యాంశాలలో ఏర్పాటుచేసిన రుచికరమైన, ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలను ఫుడ్ ఫేట్ లో అతిథులు ఆస్వాదించారు. అదేవిధంగా ఏడవ తరగతి విద్యార్థులు స్వయంగా వారి స్వహస్తాలతో తయారుచేసిన పర్సులు, కీ చైన్లు, రబ్బర్ బ్యాండ్లు, చెవి పోగులు, గాజులు ఇతర వస్తువులను క్రాఫ్ట్ మేళాలో ప్రదర్శించి సందర్శకులను ఆకర్షింపజేశాయి. దీంతో పాఠశాల ప్రాంగణం ఓ సందడి వాతావరణాన్ని సంతరించుకుంది. విద్యార్థులు తయారుచేసిన ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వి. ప్రభాదేవి, అకాడమిక్ డైరెక్టర్ టి. వసంత, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ పి. సుజాత, ప్రిన్సిపల్ పి. విజేత, ఫుడ్ ఫేట్ ఇన్చార్జ్ నవ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జుబేర్ కి సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ పట్టణంలోని బి ఆర్ ఎస్పార్టీకార్యాలయంలోమున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ షేక్ జుబేర్‌నీ కోనాపూర్ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు ఇటీవల వైస్చైర్మన్పదవిముగియడంతోమర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన పట్టణంలోని పలు కాలనీలో చేసిన సేవలను కొనియాడారు పార్టీ బలపితం కోసం మరింత కృషి చేయాలని వారు జూబెర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో కోనపూర్ గ్రామానికి చెందిన నాయకులు షేక్ అక్బర్ ,శంకమేశ్వర్ గౌడ్ ,గాజుల లక్ష్మణ్ అలాగే బాన్సువాడ నాయకులు మోచి గణేష్ , యువ నాయకులు శివ కుమార్ సూరి, రమేష్ యాదవ్, గోపి, సంజయ్, కృష్ణమూర్తి , బి ఆర్ ఎస్నాయకులు ,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గొల్ల హనుమల్లు కుటుంబాన్ని పరామర్శించిన బారాస నాయకులు..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ పట్టణం లోని డబుల్ బెడ్రూం బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్త గొల్ల హన్మండ్లు మరణించటంతో గురువారంబాన్సువాడనియోజకవర్గ నాయకులు, మాజీపురపాలక సంఘం వైస్ చైర్మన్ జుబేర్ వారి కుటుంబాన్ని పరామర్శించాటము జరిగింది. ఆయన తోపాటుఉద్యమ కారులు మహేష్ ,యువనాయకుడు శివ కుమార్ సూరి, రమేష్ యాదవ్ ,సంజయ్ , గోపి, శంకర్, కృష్ణమూర్తి,నాయకులు,కార్యకర్తలు, తదితరులు, ఉన్నారు.

## నులి పురుగుల నిర్మూలనకు కృషి చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం ఈనెల 10న ఉన్నందున ప్రతి ఒక్క చిన్నారికి నులిపురుగుల నివారణ మాత్రలు వేయాలని వైద్యులు కీర్తి, సుమీహుల అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో నులి పురుగుల నిర్మూలన కు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి మండల స్థాయి అధికారులు ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి సిబ్బందికి, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంతో పాటు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీలు చేపట్టాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సౌభాగ్య, ఆరోగ్య సిబ్బంది దయానంద్, తదితరులు, పాల్గొన్నారు.

## శ్రీశైలంకు శివ స్వాముల పాదయాత్ర..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని సంగమేశ్వర ఆలయం నుంచి 35 మంది శివ స్వాములు గురువారం పాదయాత్రగాశ్రీశైలంబయలుదేరారు. పట్టణంలోని ప్రధాన రహదారి వెంట మంగళ హారతులతో మహిళలు వారికి స్వాగతం పలికారు. 12 రోజులపాటు సుమారు 180 కిలోమీటర్లు పాదయాత్ర కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాండ్ల సుభాష్ గురుస్వామి, ఆనంద్ కుమార్, హనుమాన్లు,సుధీర్ ,సంగమేశ్వర్, తదితరులు, పాల్గొన్నారు.



## రూ.12 కోట్ల గంజాయి, నిషేదిత మత్తు మందుల కాల్చివేత

### 1700 కేజీల గంజాయి, 64 కేజీల ఆల్ప్రోజోలం దాహనం

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ క్రైం

నిజామాబాద్, బోధన్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలో 154 కేసుల్లో పట్టుబడిన రూ.12 కోట్ల విలువ చేసే గంజాయి, మత్తు పదార్థాలను గురువారం కాల్చివేశారు. నిజామాబాద్ డిప్యూటి కమిషనర్ సోమిరెడ్డి డిస్పోజల్ అధికారిగా ఇచ్చిన అదేశాల నిజమాబాద్ ఎక్సైజ్ సూపరిండెంట్ కే. మల్లారెడ్డి ఇతర యంత్రాంగం నిమాబాద్ జి ల్లా జక్రాన్‌పల్లిలో ఉన్న ప్రభుత్వ అమోదిత కాల్చివేత కంపెనీ మేడికేర్‌లో గంజాయి, మత్తు పదార్థాలను కాల్చివేశారు. కాల్చివేసిన వాటిల్లో 1700.5 కిలోల గంజాయి, 64.27 కిలోల ఆల్ప్రోజోలం, 72.2 కిలోల డైజోఫామ్, ఒక గంజాయి మొక్కను కాల్చివేశారు. గంజాయి, మత్తు మందులను కాల్చివేసిన ఎక్సైజ్ అధికారులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బికమలాసన్‌రెడ్డి అభినందించారు.






since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com




# అలీసాగర్ లో నేషనల్ గ్రీన్ కోర్ప్స్ ప్రకృతి శిబిరం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





విద్యార్థులకు తరగతి గదుల నుండి ప్రకృతి , ప్రయోగాత్మక కార్యకలాపాల నుండి అనుభవంతో పొందే జ్ఞానానికి ఎన్విరాన్‌మెంట్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ అనుబంధంగా ఉంటుందని రాష్ట్ర ఎన్జీసీ ప్రాజెక్టు అధికారి విద్యాసాగర్,నిర్మల్ జిల్లా ఎన్జీసీ కోఆర్డినేటర్ మోహన్ రావులు అన్నారు.ఈ మేరకు ఎడపల్లి మండలంలోని అలీసాగర్ ఉద్యాన వనంలో నిర్మల్ జిల్లాకు చెందిన పలు ప్రభుత్వం పాఠశాలలకు చెందిన నేషనల్ గ్రీన్ కోర్ప్స్ ( జాతీయ హరిత దళం) విద్యార్థులు నిర్వహించిన మూడు రోజుల ప్రకృతి శిబిరం గురువారం ముగిసింది. నిజామాబాదు పట్టణానికి చెందిన కోటగల్లీ ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థులు, పోలీస్ లైన్,అర్సపల్లి,కల్లూరు, సారంగపూర్, వడ్డేపల్లి ప్రభుత్వ పాఠశాలల విద్యార్దులు 45మంది ఈ ప్రకృతి శిబిరంలో పాల్గొన్నారు.రాష్ట్ర ఎన్జీసీ ప్రాజెక్టు అధికారి విద్యాసాగర్,జిల్లా సైన్స్ ఆఫీసర్ గంగాకిషన్ జడ్పీహై స్కూల్ హెడమాస్టర్ జోన్స్‌ఆ ధ్వర్యంలో ఈ ప్రకృతి శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు జంతువుల సంరక్షణ, వాటి అలవాట్లు, జీవవైవిద్యం, నక్షత్రాల పరిశీలన వంటి కార్యక్రమాలను విద్యార్థులకు వివరించారు. దీంతోపాటు సూర్యోదయం అనంతరం పక్షులను పరిశీలించి వాటి ధ్వనులను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు ట్రెక్కింగ్, కొండ ప్రాంతాల పరిశీలన వంటి కార్యక్రమాలు కూడా నిర్వహించారు. పర్యావరణంలో ఎన్ క్లోసర్ ల ఏర్పాటు వాటి పాత్రను విద్యార్థులకు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రాజెక్ట్‌లు,పోటీలు, ప్రకృతి శిబిరాలు వంటి కార్యక్రమాలు విభిన్న బోధనా కార్యక్రమాల ద్వారా పర్యావరణానికి సంబంధించిన సమస్యలపై విద్యార్థులను సుస్థిరమైన జీవనశైలిని అనుసరించేలా వారిని ప్రేరేపించడం కోసం ప్రకృతి శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు.ప్రత్యేక సహజ వైవిధ్యం, వైవిధ్యమైన పర్యావరణ వ్యవస్థలు, వృక్షజాలం, జంతు జాలం, అలాగే వాటి మనుగడకు ఉన్న ముప్పులను అర్థం చేసుకోవడానికి,ఆస్వాదించడానికి శిబిరాలు సహాయపడతాయని వారన్నారు.ప్రకృతి పై విద్యార్థులకు అవగాహన కల్పించామన్నారు.ఈ శిబిరంలో నైపుణ్యత ప్రదర్శించిన విద్యార్థులకు,టీచర్స్‌కు నిర్వహకులు సర్టిఫికెట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ జోన్స్, ఉపాధ్యాయులు గగన్ కుమార్, శ్రీనివాస్, సుజాత,నగేష్, సంతోష్, శ్రీకాంత్, విద్యార్థి విద్యార్థినిలు తదితరులు ఉన్నారు.

# మండల గౌడ సంఘం కమిటీ ఎన్నిక



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

గౌడ కులస్తుల సంఘం కమిటీని, ఆలూరు మండల అన్ని గ్రామాల గౌడ కులస్తులు ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. ఆలూరు మండల గౌడ సంఘం అధ్యక్షులుగా, ఆలూరు కేంద్రానికి చెందిన అర్జున్ గౌడ్, ఉపాధ్యక్షులుగా కల్లెడ గ్రామానికి చెందిన గ్రామ మాజీ ఉపసర్పంచ్ పుంజు మనీష్ గౌడ్. దేగం గ్రామానికి చెందిన రాకేష్ గౌడ్ ఎన్నికయ్యారు. . మిర్ధపల్లి గ్రామ శ్రీకాంత్ క్యాషియర్ గా, గుత్ప గ్రామ సాయి కృష్ణ గౌడ్ ప్రధాన కార్యదర్శి, మచ్చర్ల గ్రామ సహాయ కార్యదర్శి ఎన్నికయ్యారు.ఈ సందర్భముగా కమిటి అధ్యక్షులు మాట్లాడుతూ గౌడ కులస్తులు అన్నిరంగాలలో ముందు ఉండటానికి కృషి చేస్తానని అన్నారు.అలాగే మండల అన్నిగ్రామాల సంఘసభ్యులు నాపై నమ్మకం ఉంచి నన్ను అధ్యక్షులు గా అనుకున్నందు ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపారు.

# చట్టసభల్లో 50% బీసీ రిజర్వేషన్ బిల్లు పెట్టాలి

జిల్లా నాయకుడు టీ. చక్రపాణి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



చట్టసభల్లో 50% బీసీ రిజర్వేషన్ బిల్లు పెట్టాలని జిల్లా నాయకుడు టి చక్రపాణి అన్నారు. ఈ సందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం జిల్లా నాయకుడు టీ. చక్రపాణి మాట్లాడుతూ దేశ జనగణనలో కులగనగార్పాలని, ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే బీసీలకు 50 శాతం చట్టసభల్లో రిజర్వేషన్ బిల్లు పెట్టి అమలు చేయాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, రెండు లక్షల కోట్లతో బీసీ సంక్షేమ అభివృద్ధి కొరకు బడ్జెట్లో నిధులు కేటాయించాలని, రాష్ట్రంలో బీసీ జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని, బడ్జెట్లో నిధులు జనాభా ప్రాతిపదికన కేటాయించి ఉపాధి అభివృద్ధికై ఖర్చు చేయాలని, సబ్సిడీ రుణాలు వృత్తిదారులకు అందించాలని, బీసీ అట్రాసిటీ చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని, అన్ని జిల్లాల్లో బీసీ భవన్ లను నిర్మించాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇచ్చి ప్రభుత్వానికి పంపాలని కోరడమైనన్నారు. ఈ కార్యక్రమంలో రాధా కుమార్, రమేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# జీవితంపై విరక్తితో ఒకరి ఆత్మహత్య..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

మనస్థాపంతో ఎలుకల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటనబాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలం వడ్డేపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వర్ని మండలం వడ్డేపల్లి గ్రామానికి చెందిన వల్లపు చిన్న పోశెట్టి (23) భార్య మూడేళ్ల క్రితం అతడిని వదిలి వెళ్లిపోవడంతో ఒంటరిగా జీవిస్తున్నాడు. మనస్థా పం తో జీవితం పై విరక్తి చెంది బుధవారం మధ్యాహ్నం ఇంట్లో ఎలుకల మందుతాగిఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. వెంటనే అతడిని ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై రమేష్ తెలిపారు. మృతి తల్లి సాయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# సోమేశ్వర్ పాఠశాల ఆవరణలో పిల్లల తల్లిదండ్రుల అత్యవసర సమావేశం..




టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం సోమేశ్వర్ ప్రాథమిక పాఠశాలలో గురువారం అత్యవసర తల్లి దండ్రుల సమావేశంనిర్వహించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు అయ్యాల సంతోష్మాట్లాడుతూ ప్రతి రోజుకచ్చితంగావిద్యార్థులను బడికి పంపాలని, ఇంటి వద్ద హోమ్ వర్క్ చేసేవిధంగా వారిని ప్రోత్సహించాలని, విద్యార్థులను ఎవరైనా పనికి పంపిస్తే చట్ట రిత్య నేరం, బాలలనుపనిలోపెట్టుకున్న, పనిచేయించిన బాలలహక్కులకు భంగం వాటిల్లడమే కాకుండా వారి భవిష్యత్తుఅంధకారంలోకినెట్టబడుతుంది. విద్యార్థుల అందమైన భవిష్యత్తు నిర్మించాలంటే తల్లి, దండ్రులు, ఉపాధ్యాయులు బాధ్యతయుతంగా ఉన్నప్పుడే సాధ్యమతుందని అన్నారు. తల్లి, దండ్రులు స్పందిస్తూ మా వంతు సహకారం అందిస్తామని, పాఠశాల అభివృద్ధి కొరకు తమవంతు తోడ్పాటు అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలోఉపాధ్యాయులుఉమేరోద్దీన్విద్యార్థులు తల్లి దండ్రులు పాల్గొన్నారు.

# పతిపక్షాల ఆందోళన..

మనవాళ్లను తీసుకురావడానికి ఒక విమానాన్ని కూడా పంపలేమా?. మనుషులతో ఇలాగే ప్రవర్తిస్తారా? ‘ అని ప్రశ్నించారు. దీనిపై విదేశాంగ శాఖ మంత్రి, ప్రధాని మోడీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దేశాన్ని విశ్వగురువుగా మార్చాలనే కలను చూపిస్తోన్న వారు ఇప్పుడెందుకు స్పందించడం లేదని అఖిలేశ్ యాదవ్ ప్రశ్నించారు. దేశ పౌరులను బానిసల తరహాలో చేతులకు బేడీలు వేసి, అమానవీయ పరిస్థితుల్లో బహిష్కరించడం సరికాదన్నారు. ఈ పరిస్థితుల నుంచి పిల్లలను, మహిళలను రక్షించడానికి కేంద్ర ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించారు. మనవాళ్లను బహిష్కరిస్తున్నారని ముందుగానే తెలిసినప్పుడు, కేంద్ర సర్కార్ ఎందుకు స్పందించలేకపోయిందని కాంగ్రెస్ ఎంపీ గుర్జీత్ సింగ్ ఔజ్లా మండిపడ్డారు.

# జాతీయ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు శశిధర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

కర్ణాటకలో జరిగే 70వ జాతీయస్థాయి పురుషుల బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ పోటీలకు నిజామాబాద్ జిల్లా క్రీడాకారుడు శశిధర్ ఎంపికైనట్లు అసోసియేషన్ అధ్యక్ష కార్య దర్శులు మానస గణేష్, శ్యామ్ తెలిపారు. ఈ నెల 7 నుంచి 10 వరకు కర్ణాటక రాష్ట్రంలోని బళ్లారి జిల్లాలో జరిగే 70వ పురుషుల జాతీయ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ టోర్నమెంట్ లో తెలంగాణ రాష్ట్ర జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించనున్నాడు. తెలంగాణ బాల్ బ్యాడ్మింటన్ సంఘం ఆధ్వ ర్యంలో సన్నద శిబిరాన్ని ఈనెల 1 నుంచి 6 వరకు ఏఎస్ రావు నగర్ మారుతి బాల్ బ్యాట్మెంటన్ గ్రౌండ్స్ లో సన్నద్ధ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ముగింపు కార్యక్రమంలో తుది జట్టు జాబితాను ఖరారు చేశారు. తుది జాబితాలో నిజామాబాద్ జిల్లా సీనియర్ క్రీడాకారుడు శశిధర్ ఎంపిక కావడం విశేషం. శశిధర్ జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల తెలంగాణ బాల్ బ్యాడ్మింటన్ సంఘం ప్రధాన కార్యదర్శి వి. వి. రమణ, జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షుడు మానస గణేష్, ప్రధాన కార్యదర్శి శ్యామ్, ఉపాధ్యక్షులు కిషోర్, కిషన్, రంజిత్ నరసయ్య, రాజ్ కుమార్, వ్యాయమా ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రెడ్డి, మల్లేష్ గౌడ్, కోశాధికారి రాజేశ్వర్, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు నర్సింగరావు, కార్యదర్శి కృష్ణమూర్తి, తెలంగాణ రెసిడెన్షియన్స్ స్కూల్ డిస్టిక్ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నీరజ, సంఘ సభ్యులు నాగేష్, మాధురి, సురేష్, వినోద్, భాగ్య, సీనియర్ క్రీడాకారులు తదితరులు శశిధర్ ను అభినందించారు.

# హనుమాన్ సాయి ఆలయంలో అన్నప్రసాద వితరణ మహోత్సవం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని కల్కి చెరువు కట్టపై కొలువుదిరిన హనుమాన్ సాయి ఆలయంలో గురువారం భక్తులకు అన్న ప్రసాద వితరణ దాతలు తేజస్వి కుటుంబ సభ్యులు రాజేంద్ర, మాధవి, చంద్రభాగ, సాయి తేజ, వారి ఆర్థిక సౌజన్యంతో చేపట్టారు. అంతకు ముందు ధూప, దీప, నైవేద్యాలు సమర్పించి, హారతులు ఇచ్చారు, ఐదుసార్లు హారతి చేపట్టారు, సాయంత్రం పల్లకి సేవ ,భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ సాయి ఆలయ కమిటీ అధ్యక్షుడు కాపర్తి సంగమేశ్వర్ గుప్తా, సెక్రెటరీ వనం అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు ఉప్పరి లింగం తో పాటు ఆలయ కమిటీ ప్రతినిధులు, హనుమాన్ సాయి భక్తులు, హిందూ బంధువులు, తదితరులు, పాల్గొన్నారు

# బాంబే క్లాత్ హౌస్ వారి సహకారంతో స్పోర్ట్స్ డ్రెస్సులు పుట్టినరోజు కానుకగా వితరణ

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



బిక్కనూర్ మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామంలోని ఎంపీ.పీ ఎస్ పాఠశాలలోని బాంబే క్లాత్ హౌస్ వారి సహకారంతో స్పోర్ట్స్ డ్రెస్సులు పుట్టినరోజు సందర్భంగా వితరణ చేయడం జరిగింది. పిల్లలకు అందమైన దుస్తులు, ఇవ్వడంతో పిల్లలు ఎంతో సంతోషించారు. మనసారా పిల్లలంతా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఇతరులకు సహాయం చేయడం పుణ్యం. సహాయం చేయగల గొప్ప మనసున్న గౌరవ లాల్, మనకు ఆదర్శం, ఇలాంటి కార్యక్రమాలు మనకు ఎంతో పూర్తిని స్థాయి. పేదవారికి సహాయం చేయాలని తెలుపుతాయి. దాతృత్వం గొప్ప గుణం కలిగిన బాంబే క్లాత్ హౌస్ ఓనర్ లాల్ గార్లకు పాఠశాల ఉపాధ్యాయుల బృందం తరఫున పిల్లలకు అందమైన స్పోర్ట్స్ డ్రెస్ ఇచ్చినందుకు పాఠశాల తరఫున ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి, శ్రీలత, ఉపాధ్యాయులుసిద్ధ రాములు, స్వామి, కుమార్ తదితరులు ఉన్నారు.

# బిజెపి బిచ్కుంద మండల నూతన అధ్యక్షుడిగా శెట్టిపల్లి విష్ణు నియామకం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:




బాన్సువాడ డివిజన్ పరిధిలోని బిచ్కుంద మండల భారతీయ జనతా పార్టీమండలఅధ్యక్షులుగా శెట్టిపల్లి విష్ణు నియామకం అయ్యారు. గతంలో విద్యార్థి దశ నుండి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కామారెడ్డి జిల్లాబిచ్కుంద జుక్కల్నియోజకవర్గంలోకీలకంగా పనిచేశారు. భారతీయ జనతా పార్టీ యువమోర్చా మండల అధ్యక్షునిగా, బీజేవైఎం కామారెడ్డి జిల్లా సెక్రెటరీగా, పట్టభద్రుల ఎమ్మెల్సీ అసెంబ్లీ కన్వీనర్ గా పనిచేశారు. తన నియామకానికి సహకరించిన కామారెడ్డి జిల్లా అధ్యక్షురాలు,జుక్కల్ మాజీ ఎమ్మెల్యే కుమారి అరుణతార , కామారెడ్డి శాసనసభ్యులు కాటేపల్లి వెంకటరమణ రెడ్డి , కామారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ రాము సేటు వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బిజెపి పార్టీబిచ్కుందమండలబలోపితానికి కృషి చేస్తాననితెలియజేశారు.

# సీసీ కెమెరాలు ఏర్పాటు అభినందనీయం

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్





బిక్కనూర్ పట్టణంలోని కౌసల్య దేవి ఫౌండేషన్ ద్వారాదళితవాడలో 6సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని ఎస్సై అంజనేయులు, జ్ఞాన ప్రకాష్ రెడ్డిని ఎస్సై అభినందించారు. మండల కేంద్రానికి చెందిన జ్ఞానప్రకాష్ రెడ్డి ఆయన తల్లి జ్ఞాపకం 6 సీసీ కెమెరాలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా వాటిని ఎస్సై ఆంజనేయులు ప్రారంభిం చారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల వలన నేరాలను అరికట్టేందుకు ఉపయోగపడుతుంది అని అన్నారు. కార్యక్రమంలో తాటికొండ బాబు, కోటని స్వామి, డప్పు రవి, గోసు స్వామి, భూమయ్య, గడ్డమిడి సిద్ధ రాములు, తాటికొండ రమేష్, ఉప్పల బాబు పలువురు నాయకులు ఉన్నారు.

# వివాహ విందు వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి దంపతులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ ఎస్ ఎం బి గార్డెన్ లోశ్రీ వీరభద్ర పద్మజ (ట్రాన్స్పోర్ట్ అధినేత బాన్సువాడ) పుత్రుడు అనూష్ వెడ్స్ భావన రిసెప్షన్ ఎస్ఎంబిగార్డెన్ బాన్సువాడ లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ రిసెప్షన్ విందుకు ముఖ్యఅతిథిగా ఏనుగు రవీందర్ రెడ్డి (కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాన్సువాడ) మాజీ ఎమ్మెల్యే, ఏనుగు మంజుల రెడ్డి కుటుంబ సమేతంగా హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించడం జరిగింది. ఈకార్యక్రమంలోబాన్సువాడ నియోజకవర్గంలోని వివిధ మండలాల ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, ఏనుగు రవీందర్రెడ్డి వీరాభిమానులు, కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.

# బాధ్యత ఎమ్మెల్యేలదే

(మొదటి పేజీ తరువాయి)..

ఆపార్టీ తప్పుదోవ పట్టిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కులగణనపై రాహుల్‌గాంధీతో సూర్యాపేటలో బహిరంగ సభ, ఎస్సీ వర్గీకరణపై మెదక్‌లో ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గేతో మరోసభను నిర్వహిస్తామన్నారు. బీజేపీతో మాజీ మంత్రి కేటీఆర్ లోపాయకారి ఒప్పందం చేసుకునేందుకు ఢిల్లీకి పోతున్నారని చెప్పారు. ఎమ్మెల్యేలకు ఉన్న అనుమానాలను నివృత్తి చేసినట్టు తెలిపారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో మొదటిసారిగా కులగణన చేపట్టామని గుర్తు చేశారు. రాహుల్ గాంధీ ఆశయం మేరకు పరిపూర్ణంగా సర్వే చేసి ఎవరు ఎంత సంఖ్యలో ఉన్నారో తేల్చామన్నారు.తమ పార్టీకి సంబంధించి ప్రత్యేకంగా ఎమ్మెల్యేల సమావేశం జరగలేదనీ, వారు కలిసి డిన్నర్ చేస్తే తప్పేంటి? అని ప్రశ్నించారు. ఇతర సామాజిక తరగతులపై అనుచితంగా మాట్లాడిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు షోకాజ్ నోటీసులు ఇచ్చామన్నారు. సమాధానం వచ్చాక చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని తెలిపారు. ఈ సమావేశం ద్వారా ఎమ్మెల్యేలకు ఉన్న అనుమానాలు నివత్తి చేశామన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# ఏకకాలంలో రైతు భరోసా నిధులను విడుదల చేయాలి

- సర్పంచులకు పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలి
- లేదంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



రైతు భరోసా నిధుల విడుదలపై రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేయడం పట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఏకకాలంలో రైతు భరోసా నిధులు అన్నిటిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే సర్పంచులకు పెండింగ్ బిల్లులను కూడా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గురువారం పలువురు తాజా మాజీ సర్పంచులు ఎమ్మెల్సీ కవితను తన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా గ్రామాల్లో రైతాంగం పడుతున్న కష్టాలపై, పెండింగ్ బిల్లులు విడుదల కాక పడుతున్న ఇబ్బందుల గురించి కవిత దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... రైతు భరోసా విషయంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేనట్లు కనిపిస్తుందని ధ్వజమెత్తారు. కెసిఆర్ హయాంలో రైతుబంధు నిధులు టంగుటంగు మని రైతుల ఖాతాలో పడేవని, కానీ రేవంత్ రెడ్డి సర్కార్ మాత్రం దశలవారీగా నామమాత్రపు నిధులను మాత్రమే విడుదల చేస్తూ రైతులను ఇబ్బందులపాలు చేస్తుందని విమర్శించారు. రైతులు పంట వేసి చాలా కాలం అవుతున్నప్పటికీ ఇంకా పూర్తిస్థాయి నిధులు విడుదల చేయకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఇది రైతులకు ద్రోహం చేయడమేనని స్పష్టం చేశారు. రైతులను మోసం చేయాలని ప్రయత్నం చేస్తే తాము రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఇక సర్పంచులకు పెండింగ్ బిల్లులపై స్పందిస్తూ... సర్పంచుల పదవీకాలం పూర్తయి ఏడాది అయినా ఇంకా నిధులు విడుదల చేయకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతను తెలియజేస్తున్నదని మండిపడ్డారు. ప్రజలకు సేవ చేసిన గ్రామస్థాయి ప్రజా ప్రతినిధులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే సర్పంచులకు పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి మొండి చెయ్యి..

**ఆరు గ్యారంటీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం**

**సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం తన రాజకీయ ప్రజల కోసమే బడ్జెట్ కేటాయిం పులను ఉపయోగించుకుంటుందని, కేంద్ర ప్రభుత్వం దేశానికి ప్రతినిధి కానట్టుగా, కొన్ని రాష్ట్రాలకే పరిమితమైన ప్రభుత్వంగా కొనసాగుతుందని, అందుకోసమే రాష్ట్రానికి బడ్జెట్లో మొండి చెయ్యి చూపెట్టిందని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి ఆరోపించారు. జిల్లాలోని చెన్నూరు పట్టణంలో గురువారం నిర్వహించిన సిపిఎం పార్టీ చెన్నూరు ఏరియా కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో వ్యవసాయ, ఆరోగ్య, విద్యా, సంక్షేమ పథకాలకు నిధులను తగ్గించి, కార్పొరేట్ సంస్థకు లక్షల కోట్ల రూపాయల ప్రయోజనం కలిగిస్తూ బడ్జెట్ ను ప్రవేశపెట్టిందని ఆరోపించారు. రైతులు పంటలకు మద్దతు ధర కావాలని, వ్యవసాయ అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని దేశవ్యాప్తంగా ఆందోళనలు చేసినప్పటికీ, బిజెపి ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయకుండా, వ్యవసాయ రంగానికి భారీగా నిధులు తగ్గించిందన్నారు. భీమా రంగంలో ఉన్న డబ్బులను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టడం కోసం 100 శాతం ఎఫ్డిఐ అమలు చేయాలని నిర్ణయించిందని విమర్శించారు. అదేవిధంగా సంక్షేమ పథకాల్లో సైతం పోత విధించిందన్నారు. రాష్ట్రంలో అధికారులు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మభ్యపెడుతుందే తప్ప ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ రెండుసార్లు గ్రామ సభలు నిర్వహించి, దరఖాస్తు స్వీకరించిందని ప్రజలు ఎంత ఆశతో దరఖాస్తు పెట్టుకున్నారని కానీ ప్రభుత్వం న్యాయం చేసే విధంగా వ్యవహరించడం లేదని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరులపై సిపిఎం పార్టీ రాబోయే కాలంలో నిర్మించబోయే పోరాటాలకు ప్రజలందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చెన్నూరు ఏరియా నాయకులు బోడంకి చందు, ఉమారాణి, రవి సరిత, నాగేష్, చంద్రన్న, సత్యం లు పాల్గొన్నారు.

## పాఠశాలలో స్కౌంట్స్ అండ్ గైడ్స్ యాక్టివిటీస్ నిర్వహించాలి

**స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి దొడ్ల వెంకట రాములు**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

జిల్లాలోని వివిధ పాఠశాలల్లో ఉన్న స్కౌట్ మాస్టర్లు గైడ్స్ తమ తమ పాఠశాలల్లో స్కౌట్స్ అండ్ గైడ్స్ యాక్టివిటీస్ ని సమర్థవంతంగా నిర్వహించాలని స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి దొడ్ల వెంకట రాములు సూచించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఖలీల్వాడిలో గల మోడరన్ స్కూల్లో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ వార్షిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లు రెన్యువల్ చేసి యూనిట్ ని నిర్వహించడంతోపాటు వివిధ కార్యక్రమాలను పాఠశాల స్థాయిలో నిర్వహించాలన్నారు. అదేవిధంగా విద్యార్థులను ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు సలహా సూచనలు చేశారు. అదేవిధంగా ప్రధాన సమస్య అయిన శాశ్వత భవనం లేకపోవడంతో కంపాస్ నిర్వహించేందుకు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఈ సమావేశంలో చర్చించారు. అయితే సంబంధిత పాఠశాలల స్కౌట్ మాస్టర్లు గైడ్ కెప్టెన్లు ఈ నెల 15లోగా రెన్యువల్ చేసుకొని బయోడేటాను సబ్మిట్ చేయాలన్నారు. అదేవిధంగా ఈనెల 25న వరల్డ్ థింకింగ్ డే, ఫౌండర్ డే ఉ ప్రతి పాఠశాలలో నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల స్కౌట్ మాస్టర్లు గైడ్ కెప్టెన్ లు పాల్గొన్నారు.

## పట్టా భూమిలో భవన నిర్మాణాన్ని అడ్డుకున్న మహిళ...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / రెంజల్



తన పట్టాభూమిలో గ్రామ పంచాయతీ భవనం నిర్మిస్తున్నందుకు గాను బాధిత మహిళ గురువారం నిర్మాణం పనులను అడ్డుకున్నారు.వివరాలు ఈ విధంగా ఉన్నాయి. నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం అంబేద్కర్ నగర్ గ్రామపంచాయతీ నూతన భవనం నిర్మాణం పనులను గురువారం చేపట్టారు. అయితే తన పట్టా భూమిలో భవన నిర్మాణం పనులను చేపట్టడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ పట్టాదారు కృపారాణి పనులను అడ్డుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తాను ఈ విషయమై తహసీల్దార్ ఎంపీడీవో,కలెక్టర్, ఎమ్మెల్యేలకు ఫిర్యాదు చేశానని కానీ మండల అధికారులు ఇవేమీ పట్టించుకోకుండా నిర్మాణం పనులను ప్రారంభించారని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టాదారుకు కనీసం సమాచారం ఇవ్వకుండా, నిర్మాణం పనులు ఎలా చేపడతారని ఆమె ఆరోపించారు.అవసరమైతే తాను కోర్టుకు వెళ్తానని అన్నారు. కాగా మరోసారి విచారణ జరిపి నిర్మాణం పనులు అంతవరకు నిలిపివేసి సర్వే చేసి తనకు న్యాయం చేయాలని ఆమె కోరారు.

# త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



వేసవి కాలం సమీపిస్తున్నందున జిల్లాలో త్రాగునీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో నిరంతరంగా నీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారి, మిషన్ భగీరథ అధికారి లతో కలిసి ఏఈ లు, మున్సిపల్ కమీషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో వేసవిలో త్రాగునీటి సరఫరా నిర్వహణ చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, వేసవికాలంలో జిల్లాలోని ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా నిరంతరాయంగా సరఫరా చేసే విధంగా కార్యచరణ రూపొందించి అమలు చేయాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకంలోని మంచిర్యాల, నస్పూర్ మున్సిపాలిటీలలోని వార్డులకు అవసరమైన మేరకు త్రాగునీటిని అందించాలని, పైప్లైన్ల మరమ్మత్తులను గుర్తించి, త్వరితగతిన పూర్తి చేసి, అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. మిషన్ భగీరథ కార్యక్రమంలో పైప్లైన్ల లీకేజీ కారణంగా కలుషిత నీరు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అనుమానిత నీటిని పరీక్షించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అమృత్ 2.0 పథకం క్రింద చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేసి, వేసవి కాలంలో నీటిని అందించేందుకు సిద్ధం చేయాలని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, త్రాగునీటిని అందించే ఓవర్హెడ్ ట్యాంకులను సమయానుసారంగా శుభ్రపరచాలని, మున్సిపల్ పరిధిలోని వార్డులలో ప్రతి ఇంటి నుండి ప్రతి రోజు తడి చెత్త, పొడి చెత్తలను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని సూచించారు. గత 3-4 సంవత్సరాలుగా జిల్లాలో త్రాగునీటి సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి, పూర్తి వివరాలతో నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తి తుకారాంజీకి విన్నపాలు..

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లా అడ్మినిస్ట్రేటీవ్ జడ్జిగా నియమితులైన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్. తుకారాంజీని హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా కలుసుకుని పూలగుచ్ఛం అందజేసి రెండు పేజీల వినతిపత్రం అందజేసినట్లు నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ మోహన్ గౌడ్ తెలిపారు. సీనియర్ న్యాయమూర్తిగా తమ అనుభవంతో జిల్లాకోర్టు లోని పలు సమస్యలను పరిష్కరించాలని కోరినట్లు ఆయన వివరించారు. జిల్లాకోర్టులో ఖాళీగా ఉన్న న్యాయాధికారుల పోస్టులను భర్తీ చేయాలని, ఓల్డ్ విద్యా శాఖ కార్యాలయ స్థలాన్ని జిల్లాకోర్టు అవసరాలకు కేటాయించే విదంగా చొరవ చూపాలని కోరినట్లు జగన్ తెలిపారు. హైకోర్టు ప్రాంగణంలోనే గల అడ్వొకేట్ జనరక్ సుదర్శన్ రెడ్డిని, అదనపు గవర్నమెంట్ ప్లీడర్ మహేష్ రాజ్ లను మర్యాద పూర్వకంగా కలిసి నిజామాబాద్ బార్ అసోసియేషన్ ను సందర్శించాల్సిందిగా కోరినట్లు తెలిపారు.

## ఇండోర్ స్టేడియం ను సందర్శించిన రాష్ట్ర సంఘం బాధ్యులు

**జిల్లా కబడ్డీ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర బాధ్యులకు ఘన సన్మానం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్ /ముప్కాల్



ముప్కాల్ మండల కేంద్రంలోని భూదేవ్ ఇండోర్ స్టేడియం ను తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ బాధ్యులు సందర్శించారు. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర కబడి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహేందర్ రెడ్డి, రాష్ట్ర మాజీ ఒలింపిక్ కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జగదీష్ యాదవ్, ఇండియా (ప్రో) కబడ్డీ కోచ్ శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ట్రెజరర్ రవి, కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంపత్ కుమార్, ప్రధాన కార్యదర్శి మల్లేశం, రాజన్న సిరిసిల్ల జిల్లా సెక్రటరీ మల్లారెడ్డి, కోచ్ జ్యోతిశ్వర్, రంగారెడ్డి సెక్రటరీ రవీందర్, సీనియర్ జాతీయ కబడ్డీ క్రీడాకారులు సతీష్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు అంద్యాల లింగయ్య, ప్రధాన కార్యదర్శి కె. గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర సంఘం బాధ్యులను ఘనంగా సన్మానించారు. అంతకుముందు జాతీయ కబడ్డీ సీనియర్ క్రీడాకారుడు, నిజామాబాద్ జిల్లా కబడ్డీ సంఘ కోచ్ గా వ్యవహరించిన ఈగ లింబారెడ్డి (రిటైర్డ్ సబ్ ఇన్స్పెక్టర్) మాతృమూర్తి బుధవారం రోజు సాయంత్రం స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ సభ్యులు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం వారి మాతృమూర్తి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాల పాటు మౌనం వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు శ్రవణ్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ రాజ్ కుమార్, ఊషూ రాష్ట్ర క్రీడా అధ్యక్షుడు ఏలేటి గంగాధర్, ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ సభ్యులు నునుగొండ అంజయ్య, కనకయ్య గౌడ్, మోతె గంగారెడ్డి, చిల్క దినేష్, సాయిలు, ఆరిఫ్, హరీష్, చైతన్య యువజన సంఘం నాయకులు పల్లికొండ గోపీనాథ్, టి. సాయన్న, కొమ్ముల నర్సయ్య, గద్దల గంగారాం, బుస్సాపూర్ గంగారెడ్డి, కొండజి శ్రీను, ఏట్టెం మహేష్ యాదవ్, ధనుష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నరేందర్

**రాష్ట్ర సహాయ కార్యదర్శిగా డాక్టర్ కర్క గణేష్ తోపాటు ఇతరులకు చోటు**





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పిడిఎస్యు రాష్ట్ర సంఘంలో నిజామాబాద్ జిల్లా నాయకులకు స్థానాలు కల్పించారు. పిడిఎస్యు రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ఫిబ్రవరి 4, 5 తేదీలలో భద్రాచలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగింది. ఈ జనరల్ కౌన్సిల్లో నిజామబాద్ జిల్లాకు చెందిన ఎం. నరేందర్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, డాక్టర్ కర్క గణేష్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా, రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎస్. కే. అషర్, ఎల్. అనిల్ కుమార్ లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర జనరల్ కౌన్సిల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాన్ని నిర్మించాలని, స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల విడుదల కోసం, ప్రభుత్వ విద్యాలయాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికై, అందరికీ సమాన విద్య కొరకై, విద్యా కాషాయీకరణకు వ్యతిరేకంగా విద్యా పోరాటాలు నిర్మించాలని అనేక తీర్మానాలు చేశారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

**జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ఆదేశం**

**సమయపాలన పాటించని నలుగురు ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీస్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం



విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని జిల్లా విద్యాశాఖధికారి పి. అశోక్ ఆదేశించారు. గురువారం నిజామాబాదు జిల్లాలోని వినాయక నగర్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సమయంలో నలుగురు ఉపాధ్యాయులు సమయానికి రాలేనందున వారికి షో కాజ్ నోటీసు జారీ చేశారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ.. పాఠశాల సమయానికి ఉపాధ్యాయులు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. అంతేకాకుండా విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించడంతోపాటు పరిసర ప్రాంతాలలో పరిశుభ్రత పాటించాలని సూచించారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
07-02-2025
5

# నిందుతులను కఠినంగా శిక్షించాలి..

## బాధిత కుటుంబానికి రక్షణ కల్పించండి

## భాదితులను పరామర్శించి కుటుంబ సభ్యులలో మనోధైర్యాన్ని నింపిన.. రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి
(పోతరాజు వెంకన్న)



సూర్యాపేట జిల్లా కేంద్రంలో హత్యగావించబడిన వడ్లకొండ కృష్ణ అలియాస్ మాల బంటి నిందితులను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు.గురువారం రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ అలాగే సభ్యులు బంటి ఇంటికి వెళ్ళి బంటి భార్య భార్గవి, తండ్రి బిక్షం ,అక్క శ్వేత,బావ నరేష్ లను పరమర్శించి మనో ధైర్యం కల్పించారు.బంటి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం జిల్లా కలెక్టరెట్ కు వెళ్ళి బంటి హత్య కేసు పురొగతి పై చర్చించారు.బాధిత కుటుంబానికి రక్షణ కల్పించాలని అలాగే భాధితులకి త్వరగా న్యాయం జరిగేలా చూడాలన్నారు. కేసు వెనక్కి తీసుకుంటే రెండు కోట్ల రూపాయలు ఇస్తామని లేకపోతే చంపెస్తామని బెదిరిస్తున్నారని బాధితులు కమిషన్ చైర్మన్ కి చెప్పగా హత్యలో పాల్గొన్న నిందితులను,బెదిరింపులకు పాల్పడుతున్న దుండగులను గుర్తించి తక్షణమే అరెస్టు చేయాలని ఆదేశించారు.ఇప్పటి వరకు ఆరుగురు నిందితులను అరెస్టు చెశామని మిగతవారిని సైతం అరెస్టు చెస్తామని అదనపు ఎస్పీ, డిఎస్ పి వివరించారు. బాదిత కుటుంబానికి నాలుగు లక్షల నష్టపరిహారం చెల్లించామని కలెక్టర్ వివరించారు. కుటుంబాన్ని పూర్తి స్థాయిలో అదుకొవాలని చట్టం ప్రకారం నిత్యావసర సరుకులు తక్షణ సహయం అందజేయాలని, పెన్షన్ ,ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని,అయిదు ఎకరాల భూ పంపిణీ చెయాలని,ఉద్యోగం ఇవ్వాలని చైర్మన్ కలెక్టర్ ని అదెశించారు.ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా డివియంసి సమావేశం జరపాలని,ప్రతి నెల చివరన పౌర హక్కుల దినోత్సవం జరపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషన్ సభ్యులు జిల్లా శంకర్,రాంబాబు,ఆర్డిఓ వేణు మాధవ్ ,ఎస్సీ సంక్షేమ అధికారి లత, అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కిసాన్ అగ్రి షో ను సద్వినియోగం చేసుకోవాలి

## చెన్నూరు ఏడిఏ బానోత్ ప్రసాద్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



హైదరాబాద్ నగరంలోని హైటెక్స్ లో ఫిబ్రవరి 7,8,9 న నిర్వహించు కిసాన్ అగ్రి షో-2025 ను మండలం లోని రైతులు సందర్శించి, సద్వినియోగం చేసుకోవాలని చెన్నూరు ఏడిఏ బానోతు ప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన మండలంలోని పులిమడుగు గ్రామం లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ, అగ్రి షో లో వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్కరణ ప్రదర్శనను వీక్షించడంతో వ్యవసాయ రంగంలో మరింత అవగాహన పొందవచ్చునని, ఈ వ్యవసాయ ప్రదర్శన సందర్శించడంతో వ్యవసాయం అనుబంధ రంగాల్లో జరుగుతున్న అభివృద్ధి గురించి తెలుసుకోవచ్చునని తెలిపారు. అదేవిధంగా నూతన వ్యవసాయ యంత్ర పరికరాల ప్రదర్శనతో పాటు విత్తనాలు, పురుగుల మందులు తదితర వాటిలో నూతన ఆవిష్కరణలు తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ ప్రదర్శనకు రైతులు సొంత ఖర్చుతోనే వెళ్లాలని సూచించారు. అదేవిధంగా మండలంలో నిర్వహించబడుతున్న డిజిటల్ క్రాఫ్ట్ సర్వేకు రైతులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు ముత్యం తిరుపతి, కనకరాజు లు పాల్గొన్నారు

# రిక్రూట్మెంట్ ఫౌండేషన్ కోర్సులకు ఉచిత శిక్షణ

## జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి పురుషోత్తం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని బిసి, ఎస్సి, ఎస్టి, ఈబిసి లలో డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఆర్ఆర్బి, ఎస్ఎస్సి, బ్యాంకింగ్ రిక్రూట్మెంట్ ఫౌండేషన్ కోర్సులకు ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి ఏ పురుషోత్తం, బిసి స్టడీ సర్కిల్-ఆదిలాబాద్ సంచాలకులు జి ప్రవీణ్ కుమార్ గురువారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 15 నుండి 4 నెలల ఉచిత శిక్షణ ప్రారంభించడం జరుగుతుందని, అభ్యర్థుల కు బుక్ ఫండ్, ప్రతి నెల స్టైఫండ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. తల్లిదండ్రుల ఆదాయం గ్రామీణ ప్రాంతాలలో 1 లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాలలో 2 లక్షల రూపాయల లోపు ఉండాలని, అభ్యర్థుల ఎంపిక విధానం రూల్ ఆఫ్ రిజర్వేషన్, ఇంటర్మీడియట్, డిగ్రీ పరీక్షలలో వచ్చిన మార్కుల ఆధారంగా ఉంటుందన్నారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులకు ఫిబ్రవరి 9వ తేదీ లోగా ఆన్లైన్లో www.tgbcstudycircle.cgg.gov.in వెబ్సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని, ఫిబ్రవరి 12 నుండి 14 వరకు ధృవపత్రాల పరిశీలన ఉంటుందని తెలిపారు. ఇతర వివరాలకు 08732-221280 నంబర్లో సంప్రదించవచ్చునని, ఆసక్తి అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ఇంచార్జి ఎంఈఓగా కట్ట అంజనేయులు బాధ్యతలు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండల ఇంచార్జి విద్యాధికారిగా కట్ట అంజనేయులు గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఎడపల్లి ఇంచార్జి ఎంఈఓగా బాధ్యతలు నిర్వహించిన సాయిలు ఇటీవల ఉద్యోగ విరమణ పొందారు.ఎడపల్లి ఎంఈఓగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా విద్యాధికారి ఉత్తర్వులు జారీ చేయడంతో గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈమేరకు మండల విద్యావనరుల కేంద్రంలో ఇంచార్జి ఎంఈఓ కట్ట అంజనేయులును పిఆర్టియు ఎడపల్లి మండల శాఖ అధ్యక్షుడు సాయిరెడ్డి, ప్రధానకార్యదర్శి తూప్రాన్ గోవర్ధన్, మాజీ ఎంఈఓలు సాయిలు, మండల పిఆర్టియు అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీ లింగా బాలేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రామారావు,మహిళా ఉపాధ్యక్షులు నూర్జహాన్,యూనియన్ బాధ్యులు నరేందర్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, రామారావు, దత్తాత్రి, శ్రీనివాసరెడ్డి, రవికుమార్ పిఆర్టియు రెంజల్ మండల శాఖ జనరల్ సెక్రటరీ, వై కిషోర్,నాందేవ్,నాయకులు సన్మానించారు.

# కేంద్రీయ విద్యాలయంలో హరిత మహోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి




మొక్కలను నాటి ప్రకృతి సమతుల్యతను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని కేంద్రీయ విద్యాలయం మహబూబాబాద్ ఇన్చార్జి ప్రిన్సిపల్ ముఖేష్ కుమార్ అన్నారు. హరిత మహోత్సవము లో భాగంగా నేడు పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులతో కలిసి వివిధ రకాల పండ్ల, ఔషధ మొక్కలను నాటినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొక్కలను నాటడం ద్వారా చెట్ల సంఖ్య పెరిగి వాతావరణము సమతుల్యత చెందడంతో పాటుగా ఉష్ణోగ్రతలను తగ్గిస్తూ ప్రకృతి వైపరీత్యాలనుండి మానవుని మొక్కలు కాపాడుతాయని తెలిపారు. మొక్కలను కాపాడుకోవడం ద్వారా మనిషి తనను తాను కూడా కాపాడుకున్న వాడు అవుతాడని అన్నారు. మొక్కలను నాటడమే కాకుండా , సంరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలని విద్యార్థులకు హితబోధ చేసినారు . ఈ కార్యక్రమంలో నితీష్ కుమార్, ఇమాముద్దీన్ మహమ్మద్, దుర్గాప్రసాద్ తో పాటుగా విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# చెస్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడిగా కృష్ణకాంత్ ఆచార్య

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

చదరంగం అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడిగా పట్టణానికి చెందిన పంచముఖి ఆంజనేయ స్వామి దేవాలయ అర్చకులు, పంచముఖి వెల్ఫేర్ సొసైటీ సభ్యుడు డింగిరి కృష్ణకాంత్ ఆచార్య నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం తెలంగాణ రాష్ట్ర చదరంగం అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఎండి సిరాజ్ ఉర్ రెహమాన్ కృష్ణకాంత్ ఆచార్యకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కృష్ణకాంత్ ఆచార్య గతంలో పేదవారికి చేసిన సహాయాలు ఎన్నో ఉన్నాయని కొనియాడారు. ఆయన తన సేవలతో జిల్లాలోని చదరంగం క్రీడాకారులను ప్రోత్సహిస్తారని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కృష్ణకాంత్ ఆచార్యకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చెస్ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఈగ కనకయ్య అభినందనలు తెలియజేశారు.



# సమ్మక్క సారలమ్మలకు మొక్కులు చెల్లించిన ఏరియా జిఎం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి ఏరియాలోని రామకృష్ణాపూర్ ఆర్కే 1ఏ సమీపంలో గల సమ్మక్క సారలమ్మ అమ్మవార్లకు గురువారం ఏరియా జిఎం జి దేవేందర్ మొక్కులు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమ్మక్క సారలమ్మ అమ్మవార్లకు ప్రతి రెండు సంవత్సరాలకు జరిగే జాతరలో భాగంగా ఈ సంవత్సరం యధావిధిగా మొక్కులు చెల్లించడం జరిగిందని తెలిపారు. అమ్మవారి కరుణ కటాక్షాలు ఎల్లవేళలా సింగరేణి ఉద్యోగులపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రతాప్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, ఆర్కేపీ ఉపాధ్యక్షుడు ఇప్పకాయల లింగయ్య, బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు తిరుపతి గౌడ్, ఏరియా నాయకులు పి బాణయ్య, ఆంటోని దినేష్, సివి రమణ, జెట్టి మల్లయ్య, గాండ్ల సంపత్, సిహెచ్చి శర్మ, మద్రి కుమార్, హరి రామకృష్ణ, గుమ్మడి సంపత్, జువ్వాజి శ్రీనివాస్, ఏరియా ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత:

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పట్టణంలో మున్సిపల్ లో పనిచేస్తున్న తిరుపతి అనే ఆటో డ్రైవర్ అకాలంగా మృతి చెందడంతో గురువారం ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆయన మృతికి సంతాపం తెలియజేస్తూ, పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ముందుగా తిరుపతి చిత్రపటానికి యూనియన్ ఆధ్వర్యంలో పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్షుడు మొయ్య రాంబాబు మాట్లాడుతూ, ముందుగా ఆటో డ్రైవర్లు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా భీమా చేయించుకోవాలని సూచించారు. కుటుంబంలో ఎవరైనా ఇంటి యజమాని మరణిస్తే, కుటుంబం మొత్తం చిందరవందర అవుతుందని, భీమా తో కుటుంబానికి ఎంతోకొంత చేదోడువాడుగా ఉండే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ముఖ్య సలహాదారులు చొప్పరి లచ్చన్న, సభ్యులు పంబాల శ్రీనివాస్, సముద్రాల శ్రీనివాస్, రాజ కుమార్, ఎస్కే గౌస్, నాగరాజు, బొల్లం రమేష్, శంకర్, శ్రీనివాస్, లచ్చన్న లు పాల్గొన్నారు.

# క్యాన్సర్ బారిన పడకుండా ముందు జాగ్రత్త చర్యలు పాటించండి




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

దేశంలో విజృంభిస్తున్న క్యాన్సర్ మహమ్మద్ రాకుండా ప్రజలందరూ ముందు జాగ్రత్త చర్యలు పాటించాలని జిల్లా సబ్ జడ్జి, న్యాయ సేవ అథారిటీ కార్యదర్శి అర్పిత మారంరెడ్డి సూచించారు. పట్టణంలోని తవక్కల్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన క్యాన్సర్ నివారణ సదస్సుకు ఆమె, మంచిర్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ నాగవేణి, చీఫ్ డిఫెన్సి లీగల్ ఎయిడ్ కౌన్సిల్ అడ్వకేట్ ఎండి సంధాని, విద్యాసంస్థల అధినేత అబ్దుల్ అజీజ్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్యాన్సర్ నివారణకు పిల్లలు, పెద్దలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరిస్తూ, పలు ప్రశ్నలకు సమాధానం తెలిపారు. అనంతరం అర్పిత మారంరెడ్డి మాట్లాడుతూ, సివిల్ కేసుల గురించి వివరిస్తూ, పేదలు, వృద్ధులు, వికలాంగులు, డబ్బులు లేని వాళ్ళు కేసులకు భయపడకుండా ఏ విధంగా కోర్టులో వాదించాలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ప్రజలందరూ తమ ఇంటితోపాటు చుట్టుపక్కల పరిసరాలను సైతం పరిశుభ్రంగా ఉంచుకోవాలని పట్టణం మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగం తెలిపారు. గురువారం పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని మార్కెట్ ప్రాంతంలో గల టీజీఆర్టీసీ ప్రయాణ ప్రాంగణ పరిసరాలను మున్సిపల్ సిబ్బంది బ్లేడ్ ట్రాక్టర్ తో శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ శ్యాంసుందర్, కాంగ్రెస్ నాయకులు మంద తిరుమల్ రెడ్డి లు పాల్గొన్నారు



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
07-02-2025


# దివ్యాంగుని కన్నీళ్ళు తూడ్చిన సహస్ర ఫౌండేషన్..!

### మంచానికే పరిమితమైన వికలాంగునికి వీల్ చైర్ వితరణ...

టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని బాబునాయక్ తండాకు చెందిన నరేష్ పుట్టుకతోనే దివ్యాంగుడు.. పుట్టుకలోనే పోలియోరావడంతో కాళ్ళు, చేతులు లేకుండా కదలలేని స్థితిలో మంచానికే పరిమితమైనాడు. తల్లిదండ్రులు మరణించడంతో నరేష్ పెద్దమ్మ అన్నీ తానై ఆ.. దివ్యాంగున్ని పోషిస్తుంది. ఆదుకునే వారికోసం అనేకమందికి మొరపెట్టుకుంది. ప్రభుత్వం ఇచ్చే వికలాంగుల పెన్షన్ తప్ప మరో సహాయం మాత్రం అందలేదు. కనీసం బయటకు, లోపలకు తీసుకు వెళ్ళడానికి వీల్ చైర్ అయినా ఇప్పించండంటూ ప్రభుత్వకార్యాలయాల చుట్టూ తిరిగినా పలితం దక్కలేదు. కొందరు మిత్రుల ద్వారా బాబునాయక్ తండాకు చెందిన నరేష్ దీనపరిస్థితిని తెలుసుకున్న వరంగల్ లోని సహస్ర ఫౌండేషన్ బాధ్యులు స్పందించారు. విషయం తెలిసి 24గంటలు కూడా తిరగకుండానే వరంగల్ నుంచి వారు నేరుగా బుధవారం మహబూబాబాద్ లోని బాబునాయక్ తండాలో ఉన్న నరేష్ వద్దకు వీల్ చైర్ తో సహా చేరుకున్నారు. టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ చేతులమీదుగా వీల్ చైర్ ను నరేష్ కు అందజేసారు. ఎంతోమంది తెలిసిన నాయకులకు, పెద్దవాళ్ళకు, గవర్నమెంట్ సార్ లకు చెప్పాం అంతా చూద్దాం అన్నారే కానీ సహాయం చేసింది లేదంటూ నరేష్, ఆయన పెద్దమ్మ కళ్ళనీళ్ళు పెట్టుకున్నారు. ఏ..తల్లి బిడ్డలో మా..బాధ, అవసరం తెలుసుకొని వంద కిలోమీటర్ల దూరం నుంచి వచ్చి వీల్ చైర్ ఇచ్చారు. మీరు నిండునూరేళ్ళు చల్లంగ బ్రతకాలి బిడ్డ అంటూ సహస్ర ఫౌండేషన్ బాధ్యులను దీవించారు. ఈ.. సందర్భంగా మాట్లాడిన టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ... గతంలోనూ సహస్ర ఫౌండేషన్ వరంగల్ జిల్లాలో అనేక మంచి కార్యక్రమాలు చేపట్టిందని, పుట్టు దివ్యాంగునికి వీల్ చైర్ విరాళంగా ఇవ్వడం ప్రశంసనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు నిర్వహించాలని ఆశీస్సులు అందజేసారు. ఈ.. కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా ప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, సహస్ర ఫౌండేషన్ బాధ్యులు అజ్మీర్, ప్రవీణ్, భరత్, రాజు, వినయ్, శివ, విష్ణు వర్ధన్, మణిదీప్, బాబునాయక్ తండావాసులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నిర్మూలనకు సమన్వయంతో పనిచేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం గురువారం ఎంపీడీవో ఆఫీసు లో మండల టాస్క్ ఫోర్స్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో ఎంపీడీవో రామారావు ,మెడికల్ ఆఫీసర్ డా.ప్రవీణ్ ఎం ఈ ఓరవికుమార్ సి హెచ్ ఓ వలిఉద్దీన్ ,పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ ఈ నెల 10న జరిగే జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా 1 నుండి 19 సం.ల పిల్లలకి అల్బెండెజోల్ మాత్రలు వేసి నులి పురుగుల నిర్మూలన కోసం కృషి చేసి, ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు... దానికోసం పంచాయితీ రాజ్ ,ఐసీడీఎస్,ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ లు కలిసి సమన్వయం తో పనిచేయాలని తెలిపారు.. ప్రతీ గ్రామం లో ముందురోజు టామ్ టామ్ చేయించి మైకింగ్ చేయించి ప్రజల్లో అవగాహన కల్పించాలి. ప్రతీ పాఠశాలల్లో,అంగన్వాడి సెంటర్లలో ఆ రోజు విద్యార్థులు 100 శాతం హాజరు అయ్యేలా చూసుకోవాలి. దీని ద్వారా పిల్లల్లో రక్తహీనత,పోషకాహార లోపంను నివారించవచ్చు...తద్వారా పిల్లల యొక్క హాజరు శాతాన్ని పెంచవచ్చు. ఆ రోజు రాని పిల్లలని తిరిగి 17 వ తారీఖు రోజున మాప్ అప్ రోజున తిరిగి వేయబడును.ప్రతీ స్కూల్,అంగన్వాడి సెంటర్ లలో నీటి సౌకర్యం ఉండేలా చూసుకోవాలి,పిల్లలకి ఏవైనా ఇబ్బంది కలిగితే వెంటనే ఏ ఎన్ ఎం లేదా ఆశాలకు సమాచారం అందించాలి.లేదంటే దగ్గర్లోని పి హెచ్ సి కి తరలించవలిసి ఉంటుందనీ చెప్పడం జరిగింది ఈ సమావేశం లో పంచాయితీ సెక్రటరీలు ,MLHP లు సుమలత,తార, అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎంలు,ఆశాలు పాల్గొన్నారు

## క్రీడారత్న అవార్డు గ్రహీత జమీల్ ఖాన్‌కు ఘన సన్మానం..

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పట్టణానికి చెందిన అంతర్జాతీయ కరాటే క్రీడాకారుడు పఠాన్ జమీల్ ఖాన్ ఇటీవల భారత క్రీడారత్న అవార్డు అందుకున్న సందర్భంగా గురువారం పట్టణంలోని పాత బస్టాండ్ లో స్థానికులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్ మాట్లాడుతూ, జమీల్ ఖాన్ భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జమీల్ ఖాన్ ను జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో గుడికందుల రమేష్, కనకయ్య గౌడ్, హృదయ రాజ్, అంకం రాజ్ కుమార్, శ్రీధర్, సాగర్, రవి, మహేష్, స్వామి, భూషణ్, పోశం చంద్రకాంత్ లు పాల్గొన్నారు.

## సుదగాని కనకయ్య జ్ఞాపకార్థం

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

(పోతరాజు వెంకన్న)

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వెంపటిలో కీర్తిశేషులు సుదగాని కనకయ్య గారి పదవ వర్ధంతి సందర్భంగా వారి అన్నగారు సుధగాని రాజయ్య గారు రిటైర్డ్ ఉపాధ్యాయులు చిత్తలూరి వెంకటరామనర్సమ్మ ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వదిన కనకయ్య జ్ఞాపకార్థంగా 20,000/- వేల రూపాయల విలువచేసే నోటు పుస్తకాలు పలకలను ముఖ్య అతిథులుగా విచ్చేసిన మండల విద్యాధికారి శ్రీ బోయిని లింగయ్య వెంపటి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మేడబోయిన శ్రీనివాస్ చేతుల మీదుగా విద్యార్థులకుపంపిణీ చేశారు.. ఈ సందర్భంగా మండల విద్యాధికారి బోయిని లింగయ్య గారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పేదరికాన్ని అదిగమించి విద్యలో రాణించినప్పుడే భవిష్యత్ ఉజ్వల మవుతుందని,దాతలు ఇస్తున్న సహాయాన్ని,సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.. పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు.. మెడబోయిన శ్రీనివాస్ గారు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం దాతలు ముందుకు రావడం మంచి పరిణామం అన్నారు. సుదగాని రాజయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తన సోదరుని వర్ధంతి సందర్భంగా.. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నామని భవిష్యత్తులో కూడా పాఠశాల విద్యాభివృద్ధి కోసం. తోడ్పాటునందిస్తామని, ప్రతి సంవత్సరం స్వాతంత్ర దినోత్సవం రోజు విద్యార్థులకు బహుమతులు అందిస్తామన్నారు.. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాలకుర్తి ఎల్ల య్య మల్లెపాక రవీందర్ గట్టు మాధవి, బండారుభవాని, నిమ్మర బోయిన నవీన, జీడి అనిల్ కుమార్, మిట్ట కడుపులో విక్రమ్, గుండ్ల ఆంజనేయులు, రమాదేవి మంజులలు పాల్గొన్నారు.

# నోటు పుస్తకాలు పలకల పంపిణీ...



## టచ్ ఆసుపత్రిలో మరో క్లిష్టమైన సర్జరీ విజయవంతం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని టచ్ ఆసుపత్రిలో మరో క్లిష్టమైన సర్జరీని విజయవంతంగా నిర్వహించమని ఆసుపత్రి వైద్యులు, యాజమాన్యం గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 35 సంవత్సరాల వయస్సు గల మహిళలకు థైరాయిడ్ గ్రంథిని తొలగించడం జరిగిందన్నారు. ఈ గ్రంథి స్వరపేటిక కు అతి సమీపంలో ఉండే గ్రంథి అని, దానిని తొలగించడం చాలా అపాయంతో కూడుకున్నదని తెలిపారు. ఈ గ్రంథి మానవ శరీరంలో థైరాయిడ్ హార్మోన్లను విడుదల చేసి, శరీర మెటబాలిజం ని నియంత్రిస్తుందన్నారు. ఆపరేషన్ సమయంలో స్వరపేటికకు ఎలాంటి ప్రమాదం కలగకుండా అతి జాగ్రత్తగా చేయాలని వివరించారు. బహుశా మంచిర్యాల పట్టణంలో సమర్థవంతంగా నిర్వహించడం ఇదే తొలిసారి అని తెలిపారు.

## ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని పాలచెట్టు ఏరియాలో బెతెస్థ వాలంటరీ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం గ్రామీణ పేద మహిళలకు ఉచిత కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి వయోజన విద్యా కేంద్రం ప్రాజెక్ట్ అధికారి ముఖ్య అతిథిగా హాజరై, 10మంది మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యుడు పాస్టర్ కే ఆనంద్ మాట్లాడుతూ లిటరసీ ఇండియా ట్రస్ట్ ఆర్థిక సహాయంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.వినోద్, రాహుల్, రమేష్, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## పోస్టులు పెంచాలి.. 100% గ్రాస్ శాలరీ ఇవ్వాలి.

### రెండవ ఏఎన్ఎం ల ధర్నాలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.జి. క్లమెంట్ డిమాండ్




టైమ్స్ ఆఫ్ వార్త – ఖమ్మం


ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ (ఫిమేల్) పరీక్ష నోటిఫికేషన్ కు సంబంధించి కచ్చితంగా పోస్టులు పెంచాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఖమ్మం నగర కార్పొరేటర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోస్టులను పెంచడంతోపాటు పరీక్షకు అర్హతలేని వారికి 10 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్ తోపాటు , 100% గ్రాస్ శాలరీ ఇవ్వాలని రెండవ ఏఎన్ఎం లు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా వైద్యాధికారి కార్యాలయం ఎదుట చేపట్టిన ధర్నాకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రెండు దశాబ్దాలుగా వీరితో పని చేయించుకున్న ప్రభుత్వాలు చివరకు రిటైర్మెంట్ సమయంలో వట్టి చేతులతో ఇంటికి పంపించడం ఏమాత్రం సమంజసం కాదని ఆయన ఉద్ఘాటించారు. నూతన ఆర్థిక విధానాలతో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ వంటి పేర్లతో ఉద్యోగాలను సృష్టి అరకోరా జీతాలు ఇస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు ఉద్యోగాన్ని వదులుకోలేక మరొకవైపు చాలీచాలని జీతాలతో కుటుంబాన్ని పోషించుకోలేక కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ప్రత్యక్ష నరకాన్ని అనుభవిస్తున్నారని ఆయన ఆరోపించారు. 2021 వ సంవత్సరంలో పిఆర్సి అమలులోకి వస్తే ఇప్పటివరకు పిఆర్సి బకాయిలు చెల్లించకపోవడం అధికారుల లోపమేనన్నారు.

## ఘనంగా ఆదర్శ్ కోపరేటివ్ అర్బన్ బ్యాంకు 27వ వార్షికోత్సవ వేడుకలు..

### చిన్న, సన్నకారు, మధ్యతరగతి ప్రజలకు ఆదర్శ్ బ్యాంక్ చేయూత

### బ్యాంకు అభివృద్ధికి చైర్మన్ జి.మదన గోపాల స్వామి కృషి మరువలేనిది

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



ది ఆదర్శ్ కోపరేటివ్ అర్బన్ బ్యాంకు బోయినపల్లి శాఖ బుధవారం 27వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా బ్రాంచి మేనేజ్మెంట్ కు చెందిన మేనేజరు కె. బ్రహ్మానందం, సహాయ మేనేజర్ పి వెంకటేశం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆదర్శ బ్యాంకు ఇప్పటికే 1,300 కోట్ల బిజినెస్ మైలురాయిని దాటిందని అన్నారు. చిన్న, సన్నకారు, మధ్యతరగతి ప్రజలకు చేయూత అందించు దిశలో ముందుకు వెళు_న్న బ్యాంకు నిరంతరం సేవలు అందిస్తూ, ఎన్నో విధాలుగా సామాజిక స్పృహ కలిగిన కార్యక్రమాలు ( పిల్లలకు పొదుపు చేయుటకై కిడ్డీ బ్యాంకు, వీధి నందు చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వారి కొరకు స్వానిధి లోన్స్ రూపాయలు 10,000/- నుండి 50,000/- వరకు ) సత్వరము మంజూరు చేసే విధంగా చర్యలు చర్యలు తీసుకున్నామని అన్నారు. ఎన్నో విధాలుగా సేవలు అందించు బ్యాంకుగా ఆదర్శ బ్యాంకు ముందుకు వెళ్తుందని, అందరూ ఇట్టి బాధ్యత కలిగిన బ్యాంకుల అభివృద్ధికి ఎంతగానో సహకరించవలసిన అవసరం ఉందని ఇందుకోసము బ్యాంక్ చైర్మన్ జి.మదన గోపాల స్వామి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు.

## శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి 20 వ వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గ 121 డివిజన్ ప్రశాంత్ నగర్ లో ని శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ శ్రీ శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి వార్ల 20 వ వార్షక బ్రహ్మోత్సవం సందర్భంగా దేవాలయం లో ప్రసన్న వేంకటేశ్వర స్వామిని దర్శించు కొని స్వామి వారి కి ప్రతేక పూజా కార్యక్రమం లో పాల్గొన కూకట్ పల్లి నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంగళ్ రావు...

## పేదల పాలిట గొప్ప వరం ముఖ్యమంత్రి సహాయనిధి..

### ఎమ్మెల్యే కృష్ణా రావు

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



పేద ప్రజల కు ముఖ్య మంత్రి సహాయ నిధి ఆపదలో సంజీవిని లాగా ఆదుకుంటుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని మోతి నగర్ కు చెందిన టి. సుదర్శన్ బాబు (తండ్రి : టి. కృష్ణ మూర్తి ) చికిత్స నిమిత్తం సిఎం సహాయ నిధి కి ధరఖాస్తు చేసుకోగా, వారికి 3,00000 మంజూరైనవి. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో లబ్ధిదారులు టి. సుదర్శన్ బాబుకు మూడు లక్షల రూపాయల చెక్కును ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భాదితులకు ఎప్పుడూ అండగా ఉంటానని, సరైన వైద్య చికిత్స లు అందేవిధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలియజేసారు.

TIMES OF VARTHA (07-02-2025)MAD_times of varha main (13-2).qxd 2/7/2025 6:22 AM Page 7



## బిజెపి రాష్ట్రాలలో సుప్రీంకోర్టు

# ఎస్సీ వర్గీకరణ తీర్పును అమలు చేయాలి

- యుపీపీఎస్సీతో పాటు ఐఏఎస్, ఐపీఎస్ లలో ఎస్ సి వర్గీకరణ ఆధారంగా పోస్టులు భర్తీ చేయాలి
- ఎన్ఎస్ఎఫ్ డిసి మంజూరు చేస్తున్న రుణాలలో వర్గీకరణ ఆధారంగా రుణాలను మంజూరు చేయాలి
- మాదిగలకు జనాభా నిష్పత్తి ప్రకారము ప్రభుత్వంలో పదవుల కేటాయించాలి
- పులిగిల్ల బాలయ్య తెలంగాణ రాష్ట్ర చైర్మన్,ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ



ట్రైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

యాభై సంవత్సరాల క్రితం భారతదేశాన్ని నిర్మించడంలో మాదిగ జాతి ఎంతో కృషి చేసిందని, అయితే విదేశాల నుండి భారతదేశానికి వలస వచ్చిన బ్రాహ్మణ జాతి అంటరానితనం పేరుతో మోసం చేయడమే గాక సింధు నాగరికతను కోల్పోఏటట్లు కుట్రలు పన్నారని ఆయన ఆరోపించారు. భారత రాజ్యాంగ నిర్మాత బి ఆర్ అంబేద్కర్ కల్పించడం హక్కుల ప్రకారం సుప్రీం తీర్పుతో సామాజిక స్పృహ తో ముందుకు సాగిపోతున్నామన్నారు. ఈ నేపథ్యంలో ఎస్సీ ఏబి సిడి వర్గీకరణ పై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇటీవల చారిత్రాత్మక తీర్పు మేరకు ముందుగా బిజెపి పాలిత రాష్ట్రాలలో అమలు చేసే విధంగా భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం ఆదేశించాలని, అదేవిధంగా పార్లమెంట్లో బిల్లుయాలని ఆయన డిమాండ్ చేశారు. పులిగిల్ల బాలయ్య తెలంగాణ రాష్ట్ర చైర్మన్, ఎస్సీ వర్గీకరణ రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ. సుప్రీంకోర్టు ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తక్షణమే తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడమే గాక అసెంబ్లీలో బిల్లు మంజూరు చేయించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని ఆయన కొని యాడారు.కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే చారిత్రాత్మక సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఎస్సి ఏబిసిడి వర్గీకరణను ముందుగా బిజెపి పాలిత రాష్ట్రాలతో పాటు, కేంద్ర పాలిత రాష్ట్రాలలో అమలు చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వంతో కోరారు. అంతేగాక కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో నిర్వహించబడుతున్న యూపీపీఎస్సీలో జరిగే నియామకాలలో వర్గీకరణ ఆధారంగా నియామకాలు జరగాలని ఆయన కేంద్ర ప్రభుత్వంతో డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం సర్వీస్ లలో ఎస్సీ వర్గీకరణ చేస్తూ పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. అంతేగాక మాదిగల జనాభా నిష్పత్తి ప్రకారము రాజకీయ పదవులలో పదవులు కేటాయించాలని ఆయన అధిష్టానంతో కోరారు. మాదిగలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేం దుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేస్తున్న పారిశ్రామిక రుణాలలో ప్రాముఖ్యత క్రమంలో మాదిగలకు మంజూరు చేయాలని, అదేవిధంగా విద్య ఉపాధి రంగాలలో కాకుండా, వ్యాపార, పారిశ్రామిక రంగాలలో ప్రోత్సహిస్తూ, ఆర్థికంగా ఎదిగే విధంగా ప్రభుత్వం ప్రోత్సహించాలని పులిగిల్ల బాలయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో విజ్ఞప్తి చేస్తున్నారు.మాదిగ జాతి లక్ష్యాలను సాధించుకోవడానికి తెలంగాణ రాష్ట్రం తో పాటు ఆంధ్రప్రదేశ్ తమిళనాడు కర్ణాటక రాష్ట్రాలలో కమిటీలను ఏర్పాటు చేయడమే గాక, తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల వారీగా కమిటీలను ఏర్పాటు చేస్తామని, మహిళా న్యాయ పారిశ్రామిక విభాగాలలో అధికారిక కమిటీలను వేయనున్నామని వెల్లడించారు. ఈ సమావేశంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా చైర్మన్ దప్పు వీరస్వామి, బిచ్చాల మైసయ్య, నరి కడప విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# పని ప్రదేశంలో స్త్రీలపై లైంగిక వేధింపులు నేరం

### శారీరకంగా, మానసికంగా క్షోభకు గురి కావద్దు

### జిల్లా జడ్జి జస్టిస్ కుంచాల సునీత

ట్రైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో తమ సత్తా చాటుతున్నారనీ అయితే పని ప్రదేశంలో స్త్రీలపై లైంగిక వేధింపులు పెరుగుతుండటం వారి ప్రగతికి ప్రతిబంధకంగా మారుతోందనీ, వేధింపులు, దాడులు మహిళల్లో అభద్రతను పెంచి పోటీ ప్రపంచంలో వారి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తాయని శారీరకంగా, మానసికంగా వారిని క్షోభకు గురి చేస్తున్నారని జిల్లా జడ్జి జస్టిస్ కుంచాల సునీత ఉన్నారు. గురువారం నగరంలోని పోలిస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన మహిళలు పనిచేసే చోట జరుగుతున్న లైంగిక వేధింపుల పై అవగాహన సదస్సు నిర్వహించారు. అలాగే పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జ్ సునీత కుంచాల పాల్గొని మాట్లాడుతూ.. స్త్రీలపై అత్యాచారానికి పాల్పడినా, శారీరక సంబంధం పెట్టుకొమ్మని బలవంతం చేసినా, వారితో అశ్లీల పదజాలం వాడినా, అశ్లీలంగా ఎటువంటి సైగలు చేసినా, అశ్లీల చిత్రాలు తీసినా, చూపించినా, శారీరకంగా గాని మానసికంగా గాని వారిని ఎటువంటి లైంగిక ఇబ్బందులకు గురిచేసినా అవి లైంగిక వేధింపుల క్రిందికి వస్తాయనీ తెలిపారు. ఏదైనా ప్రభుత్వ కార్యాలయం, ప్రభుత్వరంగ సంస్థ, ప్రైవేటు సంస్థ, ప్రభుత్వ, పైవేటు కర్మాగారం, విద్యాసంస్థ, ప్రభుత్వ, ప్రైవేటు అనుబంధ సంస్థ, సొసైటీ, ట్రస్టు, ఎన్జివో, సేవలందించే సంస్థ, ఆసుపత్రి లలో మహిళపై లైంగికంగా వేధిస్తే వెంటనే స్థానిక పోలిస్ స్టేషన్ లో లేదా షీ టీమ్, భరోసా కేంద్రాలలో ఫిర్యాదు చేయాలని సూచించారు. మహిళలు పని చేసే చోటు లైంగిక వేధింపులకు గురికాకుండా అందుకు సంబంధించిన పని పరిశ్రమలు లేదా కార్యాలయంలో కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. పని చేసే చోటు మహిళలకు లైంగిక వేధింపులకు గురి చేసినట్లయితే ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంటాయని తెలిపారు.

### మహిళకు గృహ హింస నుంచి రక్షణ..

గృహ హింస చట్టం ప్రతి మహిళకు గృహ హింస నుంచి రక్షణ కల్పిస్తుందని తెలిపారు. ఈ చట్టం స్త్రీలను వారి భర్త - భార్య సంబంధాలలో హింస నుంచి మాత్రమే కాకుండా, వారు గృహ సంబంధంలో ఉన్న వ్యక్తులతో ఒకే ఇంట్లో నివసించే మహిళలను కూడా రక్షిస్తుందన్నారు. ఇది స్త్రీలను వివాహం ద్వారా వారి సంబంధాలలో హింస నుండి రక్షిస్తుందని, లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా మహిళలు న్యాయ సలహాలు సూచనలు తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. సలహాల కోసం 15100 నంబర్ కు ఫోన్ చేసి సలహాలు సూచనలు తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రస్తుతం యువత సోషల్ మీడియాలో వివిధ ఛాయాచిత్రాలు వీడియోలు భద్రంగా ఉపయోగించుకోవాలని సూచించారు. ఫోటోలు, వీడియోల ద్వారా సైబర్ నేరగాళ్లు పన్నాగం వేసి మహిళలను వేధిస్తున్నారని, వారి ఖాతా నుంచి డబ్బులు కాజేస్తున్నారని తెలిపారు. ఇలాంటి సైబర్ నేరగాల నుంచి వచ్చిన ఫోన్ కాల్ లు ఖాతా నుంచి డబ్బులు కాజేయడం జరిగితే వెంటనే పోలీసులను స్పందించి ఫిర్యాదు చేయాలని వివరించారు. అలాగే ప్రస్తుతం మైనర్ బాలికలపై అఘాయిత్యాలు పెరుగుతున్నాయని అలా జరగకుండా తమ ఇళ్లలో గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి వివరించాలని తెలిపారు. ఈ చట్టం స్త్రీలు పని చేసే ప్రదేశాలలో వారిపై లైంగిక వేధింపులను అరికట్టడానికి, అదే సమయంలో ఈ చట్టాన్ని దుర్వినియోగ పరుస్తూ తప్పుడు ఫిర్యాదులను చేయవద్దని కోరారు.

### ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ ఏర్పాటు..

ప్రభుత్వ, ప్రయివేటు సంస్థలలో పనిచేసే మహిళలు, పది మంది కాని అంతకంటే ఎక్కువ ఉద్యోగులు ఉన్నట్లయితే అక్కడ ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ (ఐసీసీ) ఏర్పాటు చేయాలన్నారు. ఇంటర్నల్ కమిటి సభ్యుల పేర్లు, సెల్ నెంబర్లు, ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల వారి కార్యాలయాల్లో అందరికి కనిపించే విధంగా బోర్డు ఉండాలన్నారు. అక్కడ పనిచేసే మహిళ వేధింపులకు గురి అయితే ఆ ఇంటర్నల్ కమిటీకి ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఈ కమిటి విచారణ జరిపి వారి సర్వీస్ రూల్స్ ప్రకారం చర్య తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి సీపీ సింధు శర్మ, అదనపు డీసీపీ (అడ్మిన్) బాస్వారెడ్డి, ఏసిపి రాజా వెంకటరెడ్డి, జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ పి. పద్మావతి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ కుష్బూ ఉపాధ్యాయ, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ రసూల్ బి, కంప్లైంట్ అథారిటీ చైర్ పర్సన్ నీరజ రెడ్డి, అదనపు డీ.సీ.పీ (అడ్మిన్) జి. బస్వారెడ్డి, అదనపు డీ.సీ.పీ (ఏ ఆర్) కె. రామచంద్ర రావు, నిజామాబాద్ ఏ.సి.పి రాజ వెంకటరెడ్డి, నిజామాబాద్ స్పెషల్ బ్రాంచ్ ఏ.సి.పి శ్రీనివాసరావు, సి.ఐలు , ఆర్.ఐ,లు ఎస్.ఐలు, ఎఆర్ఎస్.ఐ లు, పోలీస్ మహిళా ఉద్యోగినులు, సి.పి.ఓ ఆఫీస్ మహిళా ఉద్యోగినులు, ఫారెస్ట్ డిపార్ట్ మెంట్, రెవిన్యూ డిపార్ట్మెంట్, జ్యుడీషియల్ డిపార్ట్మెంట్, వస్త్రా దుకాణాల మహిళా ఉద్యోగినులు, అంగన్వాడి, ఆశా వర్కర్స్, జువెలర్స్ షాప్, ఉద్యోగినులందరూ పాల్గొన్నారు.

# సంక్షేమ సంఘం ఎన్నికల్లో ఆవు దూడ గుర్తుపై ఓటు వేసి మెజారిటీతో గెలిపించండి

### మరోమారు అవకాశం ఇవ్వండి బస్తి ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా..

### అధ్యక్ష అభ్యర్థి చంద్ర రెడ్డి విజ్ఞప్తి..

ట్రైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీలో శుక్రవారం జరిగే సంక్షేమ సంఘం ఎన్నికల్లో బస్తీకి చెందిన ఇంటి యజమానులందరూ ఆవు దూడ గుర్తుపై ఓటు వేసి అధ్యక్షుడిగా మరోమారు గెలిపించాలని ఊట్ల చంద్రారెడ్డి బస్తీ వాసులకు విజ్ఞప్తి చేశారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందని ప్రతి ఒక్కరు తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. బస్తీలోని రోడ్ నెంబర్ 9 లో గల శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆలయంలో పోలింగ్ జరుగుతుందన్నారు. స్టీరింగ్ కమిటీ సభ్యులు ఇచ్చిన ఐడి కార్డుతో పాటుగా ప్రభుత్వ గుర్తింపు కార్డు (ఆధార్ , డ్రైవింగ్ లైసెన్స్ ,ఓటర్ ఐడి )ఏదైనా ఒకటి, వెంట తీసుకుని వచ్చి ఓటును వినియోగించుకోవాలని చంద్రారెడ్డి సూచించారు. ఆవు దూడ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో అధ్యక్షుడిగా మరోమారు గెలిపించాలని బస్తి వాసులకు చంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు.

# శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం వార్షికోత్సవం

### ప్రత్యేక పూజలు చేసిన వెంకటేష్ గౌడ్

### భక్తులకు అన్నసమారాధనం నిర్వహించిన యువనేత రామకృష్ణ గౌడ్



ట్రైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ఎన్టీఆర్ నగర్ లో స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ నిర్మించిన శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం వార్షికోత్సవం సందర్భంగా కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ హోమము, హారతి పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అనంతరం భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, సాయిబాబా భక్తులు, శివరాజ్ గౌడ్, ఫోశెట్టి గౌడ్, స్థానిక వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# కెపిహెచ్‌బి కాలనీలో ప్రభుత్వం 100 పడకల ఆసుపత్రిని నిర్మించాలి

### జనసేన పార్టీ నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్



ట్రైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్ బి కాలనీ 5వ పేస్ లో ప్రభుత్వం ఆసుపత్రికై కేటాయించిన 1.72 ఎకరాల స్థలములో వెంటనే వంద పడకల ఆసుపత్రి నిర్మించాలని కూకట్ పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, జన శ్రేణులతో కలిసి ఆసుపత్రికై కేటాయించిన స్థలం వద్దకు ప్లకార్డ్స్ పట్టుకుని నిరసన తెలియజేస్తూ ర్యాలీగా వెళ్లారు.ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చి నివసిస్తూ ఉన్న సుమారు 4, 5 లక్షల జనాభాకు రోగాలు వస్తే ఆదుకోవడానికి ఆసియాలోనే పెద్ద కాలనీ అని గొప్పగా చెప్పుకునే కెపిహెచ్బి కాలనీలో ప్రభుత్వ ఆసుపత్రి లేకపోవడం చాలా బాధాకరమైన విషయమని , పేద, మధ్యతరగతుల ప్రజలకు రోగాలు వస్తే ప్రభుత్వ ఆసుపత్రి లేనందున ప్రవేట్ ఆసుపత్రి చికిత్స కై వెళ్లి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని కూకట్ పల్లి నియోజకవర్గం లో భవన నిర్మాణ కార్మికులు వాచ్ మెన్ లు, చిరు వ్యాపారస్తులు , చిన్న చిన్న ప్రైవేటు సంస్థలలో పనిచేసుకునేవారు, రిక్షా కార్మికులు , జిహెచ్ఎంసి కార్మికులు, ఇండ్లలో పని చేసుకునేవారు ఉన్నారని వారిని ఆరోగ్యపరంగా ఆదుకోవడం ప్రభుత్వం యొక్క బాధ్యతని , గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2023 లో శిలాఫలకం తో శంకుస్థాపన చేసి 9 నెలలలో ఆసుపత్రిని నిర్మిస్తామని స్థానిక ఎమ్మెల్యే మంత్రి హరీష్ రావు ప్రజలను మభ్యపరిచారు. ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే నిర్లక్ష్య ధోరణి చేస్తున్నారని , ఈ ఆసుపత్రి స్థలము కబ్జాకి గురి అవుతుందన్నారు. పేదలకు కేటాయించిన ఈ ఆసుపత్రి స్థలాన్ని కబ్జా చేసినా , ప్రభుత్వం అమ్ముకుంటామన్నా జనసేన పార్టీ ఊరుకోదని , ప్రజల తరపున తాము పోరాడుతామని , అవసరం అయితే నిరాహార దీక్ష చేస్తామని ఈ సమస్యను తాను జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తామన్నారు.ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కోఆర్డినేటర్లు డివిజన్ , ప్రెసిడెంట్లు జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు, తదితరులు పాల్గొన్నారు..

# అనుమతులకు మించి అక్రమంగా మొరం త్రవ్వకాలు...




ట్రైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలం జంలం గ్రామశివారులోని పౌల్ట్రీ ఫారం సమీపంలో గలగుట్ట నుండి యదేచ్ఛగా గురువారం మొరం తవ్వకాలు చేపడుతూ కొందరు వ్యక్తులు అక్రమంగా తరలిస్తున్నారు. తహసీల్దార్ నుండి 15ట్రాక్టర్ల కు మాత్రమే అనుమతి తీసుకోగ ఉదయం నుండి సాయంత్రం వరకు ట్రాక్టర్లు ఏర్పాటు చేసి లెక్క లేనన్ని మొరం ట్రాక్టర్లు తరలించినట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు.మండలంలో గుట్టలు మాయమౌతు న్నాయని,ఇందుకు కారణం అధికారు లేనని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.వడ్డెపల్లి గ్రామ శివారులో మొదలుకొని జాన్కం పేట,ఠాణాకలాన్, పోచారం గ్రామశివారు ప్రాంతాల నుండి మొరం అక్రమంగా తరలిపోతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై డిప్యుటీ తహసీల్దార్ అనూష ను వివరణ కోరగా మోరం తవ్వకాలకు తహసీల్దార్ 15 ట్రాక్టర్ లకే అనుమతులు ఇచ్చారని ఆమె తెలిపారు. అనుమతులకు మించి అక్రమంగా మొరం త్రవ్వకాలు జరిపినట్లయితే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# చెట్లు ఎండిపోకుండా ప్రత్యేక చర్యలు

### గ్రామపంచాయతీ కార్యదర్శి మౌనిక

ట్రైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



పెరిగిన చెట్లు ఎండిపోకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని భిక్కనూర్ మండలం కాచాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి మౌనిక చెప్పారు. గురువారం గ్రామంలో చెట్లకు వాటర్ ట్యాంకర్ ద్వారా నీరు పోయడం జరిగిందన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. నాటిన మొక్కలను ప్రతి ఒక్కరు సంరక్షించు కోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వేసవి కాలంలో చెట్లు ఎండిపోకుండా పలు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని ఆమెచెప్పారు.

# బోధన్‌లో రౌడీ షీటర్ హల్చల్..

ట్రైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలో గురువారం రాత్రి రౌడీ షీటర్ హల్చల్ చేశారు. రౌడీ షీటర్ అబ్బు పాత బస్టాండ్ లో హల్చల్ చేయడంతో మున్సిపల్ కార్మికుడు ఎల్లయ్య గాయపడ్డాడు. పెద్ద ఎత్తున ప్రజలు బస్టాండ్ వద్ద గుమ్మి గుడారు. అబ్బును నిలువరించేందుకు వచ్చిన కానిస్టేబుల్ పై తిరగబడ్డాడు. ఇటీవల జైలు నుంచి విడుదలైన అబ్బు వీరంగం సృష్టించడంతో పలువురు భయభ్రాంతులకు గురయ్యారు. పోలీస్ స్టేషన్ కు తరలించే క్రమంలో అబ్బు కు స్వల్ప గాయలయ్యాయి. అబ్బును చికిత్స నిమిత్తం బోధన్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

